# మైనారిటీ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి



వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి



## పెండింగ్ బిల్లుల చెల్లింపు అంశాలను

# ప్రభుత్వం దృష్టికి తేవాలి : ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :**అసెంబ్లీ మొదటిరోజు సమావేశాల్లో భాగంగా జీరో అవర్‌లో భీమ్‌గల్ మున్సిపాలిటీకి సంబంధించిన 100 పడకల హాస్పిటల్, వెజ్ అండ్ నాన్‌వెజ్ ఇంటిగ్రేటెడ్ మా ర్కెట్ పనుల పురోగతి, పెండింగ్ బిల్లులు చెల్లింపు అంశాలను ప్రభుత్వం దృష్టికి మాజీ మం త్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వేముల మాట్లాడుతూ నియోజకవర్గంలోని భీమ్‌గల్ మున్సిపాలిటీ కేంద్రంలో గత ప్రభుత్వ హయాంలో 100 పడకల ఆస్పత్రి మంజూరైంది. దాదాపు 80 శాతంపనులు కూడా పూర్తయ్యాయి. స్టాఫ్ అలాట్‌మెంట్ కూడా జరిగింది. హాస్పిటల్ నిర్మాణం పూర్తి కాకపోవటంతో వారందరూ వేరే ఒక దగ్గర అడ్జస్ట్ అయి పని చేయాల్సి వస్తుంది.ఈ ప్రభుత్వం వచ్చాక గత రెండు సంవత్సరాలుగా అక్కడ అసలు పనులేమి జరగటం లేదని 35 కోట్లతో మంజూరై దాదాపు 30 కోట్ల పనులు పూర్తయ్యాయి, వాటి బిల్లులను చెల్లించటంతో పాటు మిగిలిన 5 కోట్లు విడుదల చేసి ఖర్చు చేసినట్లయితే పేద ప్రజలకు వైద్యమందించటానికి 100 పడకల ఆస్పత్రి అందుబాటులోకి వస్తుందని ఎమ్మెల్యే సభలో ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. కావున వెంటనే 100 పడకల హాస్పిటల్ పెండింగ్ బిల్స్ ఇవ్వాలని, మిగిలిన 5 కోట్లు విడుదల చేసి హాస్పిటల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజానర్సింహను కోరారు. వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ పనులు కూడా త్వరగా పూర్తి చేయాలని, కూరగా మార్కెట్ రోడ్డుపై నిర్వహించటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవల్సి వస్తుందని 3.5 కోట్లతో భీమ్‌గల్ మున్సిపాలిటీ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్‌వెజ్ మార్కెట్ బిల్డింగ్ మంజూరు చేసి పనులు ప్రారంభించామన్నారు. కాంట్రాక్టర్ అడిగితే బిల్స్ రావటం లేదని అంటున్నాడు కావున బిల్స్ త్వరగా ఇప్పించి మిగిలిన ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు.

# ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్

## ప్రవేశ పరీక్షల గోడ ప్రతుల ఆవిష్కరణ..లబ్ధిదారులకు కొత్త బ్యాంకు ఖాతాల పంపిణీ




**ప్రజాపక్షం/నిర్మల్ కలెక్టరేట్:**ప్రజల నుంచి అందే ఫిర్యాదులు,వినతులపై అధికారులు తక్షణమే స్పందించి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)కిషోర్ కుమార్ ఆదేశించారు.సోమవారం నిర్మల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో ఆయనపాల్గొని జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి స్వయంగా అర్జీలను స్వీకరించారు.

**ప్రజావాణికి వెల్లువెత్తిన వినతులు..**

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజావాణికి వచ్చే ప్రతి దరఖాస్తు బాధితుల ఆశలక ప్రతిరూపమని,అధికారులు చిత్తశుద్ధితో వాటిని పరిశీలించాలని సూచించారు.ప్రధానంగా భూ సమస్యలు,ఇందిరమ్మ ఇండ్లు,పింఛన్లు,విద్య,వైద్య సదుపాయాలకు సంబంధించి ప్రజలు పెద్ద ఎత్తున వినతి పత్రాలను సమర్పించారు.క్షేత్రస్థాయిలో విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆయన ఆదేశించారు.

**గురుకుల ప్రవేశ పరీక్షల పోస్టర్ ఆవిష్కరణ:**

ప్రజావాణి అనంతరం,గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2026 27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఉమ్మడి ప్రవేశ పరీక్షల నిర్వహణపై రూపొందించిన అవగాహన గోడ ప్రతులను అదనపు కలెకర్ట్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు.అర్హులైన గిరిజన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులకు సూచించారు.

**'మీ డబ్బు మీ హక్కు' కొత్త ఖాతాల పంపిణీ..**

అనంతరం మీ డబ్బు మీ హక్కు కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించి కేవైసీ ప్రక్రియ పూర్తి చేసి,నూతనంగా యాక్టివేట్ చేసిన బ్యాంకు ఖాతాలను లబ్ధిదారులకు అందజేశారు.ఎల్డీఎం రామ్ గోపాల్ ఆధ్వర్యంలో సిద్ధం చేసిన ఈ ఖాతాల కిట్లను వివిధ శాఖల అధికారులకు అదనపు కలెక్టర్ పంపిణీ చేశారు.ప్రభుత్వ పథకాల నిధులు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి చేరేలా పారదర్శకత కోసమే ఈ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు.ఆర్డీవో రత్న కళ్యాణీ,వివిధ శాఖల జిల్లా అధికారులు,కలెక్టరేట్ సిబ్బ ం ది,ఇతరఅధికారులు పాల్గొన్నారు.

## "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పోస్టర్ విడుదల

వివరాలు మెయిన్‌లో...



## ప్రజాస్వామ్యంలో

# జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకం



### నూతన కార్యవర్గం చేపట్టే కార్యక్రమాలకు పూర్తి సహకారం ఉంటుంది, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** టీయూడబ్ల్యూజే (ఐజేయు) అనుబంధ జగిత్యాల ప్రెస్ క్లబ్‌కు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాజీ మంత్రి జీవన్ రెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోబడిన నూతన కార్యవర్గానికి శాలువాతో సత్కరించి అభినందిస్తూ శుభాకాంక్షలను మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ....ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని, ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడంలో మీడియా పాత్ర అనన్యసాధ్యమని, సమాజానికి దిక్సూచిలా నిలిచే జర్నలిస్టులు వృత్తి నైతిక విలువలు పాటిస్తూ ముందుకు సాగాలని మాజీ మంత్రి సూచించారు. ముఖ్యంగా స్థానిక సమస్యలను ప్రజల దృష్టికి తీసుకువచ్చే జిల్లా, మండల స్థాయి జర్నలిస్టుల సేవలు మరువలేనివని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు.జర్నలిస్టుల ఐక్యత బలపడినప్పుడే వృత్తి పరమైన హక్కులు, గౌరవం కాపాడబడతాయని మాజీ మంత్రి అభిప్రాయపడ్డారు. ప్రెస్ క్లబ్ వేదికగా జర్నలిస్టుల సమస్యలపై సమిష్టిగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని, అలాంటి ప్రయత్నాలకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని మాజీ మంత్రి భరోసా ఇచ్చారు. నూతన కార్యవర్గం సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేస్తూ జగిత్యాల జిల్లాలో మీడియాకు మరింత గౌరవం రావాలని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆకాంక్షించారు. నూతన కార్యవర్గం చేపట్టే కార్యక్రమాలకు తన పూర్తి సహకారం ఉంటుందని జీవన్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం జర్నలిస్టుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని, భవిష్యత్తులో ప్రెస్ క్లబ్ మరింత క్రియాశీలకంగా వ్యవహరిస్తుందని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ....నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆశీస్సులు లభించడం తమకు మరింత ప్రోత్సాహాన్ని కలిగించిందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, ఐక్యత, వృత్తి పరమైన భద్రత అంశాలపై జగిత్యాల ప్రెస్ క్లబ్ నిరంతరం కృషి చేస్తుందని, జర్నలిస్టుల సమస్యలపై ఐక్యంగా పోరాడుతూ, ప్రజల గొంతుకగా నిలవడమే ప్రెస్ క్లబ్ లక్ష్యమని జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి తెలిపారు.ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్ మాట్లాడుతూ...టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉపయోగపడే కార్యక్రమాలు, సమావేశాలు, అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్, బద్దెనపల్లి మల్లేశం, శనిగరపు శ్రీనివాస్, కోశాధికారి బోయినపల్లి శ్రీధర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కడార్ల రంజిత్ కుమార్, సంయుక్త కార్యదర్శులు బద్దం నారాయణరెడ్డి, గాజుల మహేష్, కార్యవర్గ సభ్యులు నీరటి గంగాధర్, ఎల్ల క్రాంతి కుమార్, కల్లెడ హరీష్, సామ మహేష్, వాసం రఘు, ఎండి సాబిర్, కట్కూరి సంతోష్, దిండిగల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర వైద్య సేవలందించాలి

జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్



**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి** :మండల కేంద్రంలో అత్యవసర పరిస్థితుల్లో సేవలందించే 108 అంబులెన్స్‌ను 108కి సంబంధించిన ఉన్నతాధికారులు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉమ్మడి నిజామాబాద్, నిర్మల్, కామారెడ్డి జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్ 108 వాహనాన్ని రికార్డులను తనిఖీ చేశారు. వాహనంలోని మందులు, వైద్య పరికరాలు వాటి స్థితిగతులు కనుక్కున్నారు. వాటి నిల్వలు చూసి రికార్డులు పరిశీలించి మాట్లాడారు. ప్రమాదాలు జరిగిన అత్యవసర పరిస్థితుల్లో అత్యవసర సేవలందించేందుకు సిబ్బంది ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలని, రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను త్వరితగతిన ఆస్పత్రికి తరలించాలని, గర్భిణులను ప్రసవ సమయంలో ఆస్పత్రికి అంబులెన్స్‌లోనే తరలించేలా క్షేత్రస్థాయి వైద్య సిబ్బందితో కలిసి సమన్వయంతో పని చేయాలని సూచించారు. నాణ్యమైన వైద్య సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని సిబ్బందికి సూచించారు. వాహనాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని అందులోని వైద్య పరికరాల పని తీరును ప్రతిరోజు పర్యవేక్షించాలని అలాగే రికార్డులు పరిశీలించి సిబ్బంది పనితీరును అభినందించారు. వాహనాన్ని కండిషన్‌లో ఉంచుకోవాలని, పైలెట్లు కెంపిఎల్‌ను మెరుగుపర్చుకోవాలని సూచించారు. ఈ తనిఖీలో జిల్లా కోఆర్డినేటర్ స్వరాజ్, 108 సిబ్బంది ఎతంటి జగదీష్, పైలట్ శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు

## కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే లేబర్ కోడ్స్

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్**:కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసమే 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజిస్తూ జీవో విడుదల చేసిందని,ఈ కార్మిక వ్యతిరేక జీవోలను వెంటనే ఉపసంహరించుకోవాలని యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎల్.పద్మ డిమాండ్ చేశారు.సోమవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో నిర్వహించిన టీయూసీఐ జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను సవరణ చేస్తూ కార్మిక హక్కులను కాలరాస్తోందని ఆమె విమర్శించారు.కార్మికుల శ్రమను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టే విధంగా ఉన్న ఈ కొత్త కోడ్‌ల వల్ల కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.దీని వల్ల కార్మికులకు సంఘం పెట్టుకునే హక్కు,సమ్మె చేసే హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ప్రస్తుతం ఉన్న చట్టాలే సరైన పద్ధతిలో అమలు కాకపోవడంతో కార్మికులు కనీస వేతనాలు కూడా పొందలేక పోతున్నారని,పీఎఫ్,ఈఎస్ఐ,ఐడీ కార్డులు వంటి కనీస సౌకర్యాలు లేక,ఉద్యోగ భద్రత కరువై కార్మిక వర్గం నేటికీ కొట్టుమిట్టాడుతోందని ఆమె అసహనం వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఈ జీవోను వెనక్కి తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీయూసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.రాజన్న,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్.రామ లక్ష్మణ్,జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.గంగన్న,కోశాధికారి ఎండి గపూర్,నాయకులు కే.సాయన్న,కే.లక్ష్మి ,గంగామణి,రేష్మ,రాహుఖాన్,దేవవ్వ,భీమవ్వ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల తక్షణ పరిష్కారమే లక్ష్యం

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్**:బాధితుల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం 'గ్రీవెన్స్ డే' కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి స్వయంగా ఫిర్యాదులను స్వీకరించారు.ఫిర్యాదుదారుల సమక్షంలోనే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్లో మాట్లాడి,బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని తక్షణమే అందిస్తూ సమస్యలను పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడమే తమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని,వినతులను స్వీకరించి అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి పారదర్శకంగా న్యాయం చేయాలని సూచించారు.తద్వారా పోలీసు శాఖపై ప్రజలకు నమ్మకం,భరోసా కలుగుతుందని ఆమె అభిప్రాయపడ్డారు.గ్రీవెన్స్ డేలో వచ్చే ప్రతి ఫిర్యాదునుఆన్‌లైన్‌లో నమోదు చేస్తూ,వాటి పరిష్కార ప్రక్రియను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని తెలిపారు.ప్రజలు నేరుగా తమ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని,సమస్యల పరిష్కారంలో ఎటువంటి అలస్యం జరగకుండా నిరంతరం పర్యవేక్షణ చేస్తామని ఎస్పి హామీ ఇచ్చారు.

## మున్సిపల్ కార్మికుల శ్రమ దోపిడీ ఆపాలి

జాయింట్ కలెక్టర్‌కు సిఐటియు వినతి



**ప్రజాపక్షం/నిర్మల్ కలెక్టరేట్**:రాష్ట్రవ్యాప్తంగా 2023 సంవత్సరం లోనే మున్సిపల్ కార్మికులందరికీ వేతనాలు పెరిగినప్పటికీ,బైంసా మున్సిపాలిటీలో మాత్రం నేటికీ అమలు కా కపోవడంపై సిఐటియు జిల్లా విభాగం తీవ్ర ఆగ్రహం వ్య క్తంచేసింది.ఈ మేరకు సోమవారం నిర్మల్ జిల్లా జాయింట్ కలెక్టర్‌ను కలిసి సిఐటియు నాయకులు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ మాట్లాడుతూ బైంసా మున్సిపల్ కా ర్మికులకు ప్రభుత్వం ప్రకటించిన 30 శాతం పిఆర్సీ పెం చిన వేతనాలను అమలు చేయడం లేదని విమర్శించా రు.జీవో నంబర్ 60 ప్రకారం స్కిల్డ్,అన్‌స్కిల్డ్ కేటగిరీల వా రీగా కార్మికులకు చెల్లించాల్సిన కనీస వేతనం విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని,ఫలితంగా ఒక్కో కా ర్మికుడి నుండి నెలకు సుమారు 6,100 రూపాయల వరకు వేతన దోపిడీ జరుగుతోందని ఆయన ఆరోపించారు.తమ న్యాయమైన వేతనాల కోసం బైంసా మున్సిపాల్ కార్మికులు చేపట్టిన ఆందోళన నేటికి 11వ రోజుకు చేరుకున్నా, ఇన్‌ఛార్జి కమిషనర్ ప్రేక్షక పాత్ర వహించడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు.ప్రజల ఆరోగ్యం కోసం నిరంతరం శ్రమిస్తున్న కార్మికులకు 2023 నుండి పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని,అలాగే స్కిల్డ్ వారీగా 19,500 రూపాయల కనీస వేతనాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.వేతనాలతో పాటు 2011 నుండి పిఎఫ్ డబ్బులు కార్మికుల ఖాతాల్లో జమ కాకపోవడం,వారాంతపు,పండుగ సెలవులు ఇవ్వకపోవడం వంటి అంశాలపై అధికారుల తీరును ఆయన తప్పుబట్టారు.తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించి కార్మికులకు న్యాయం చేయాలని,లేనిపక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బైంసా మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు అబ్దుల్ ఆరిఫ్,ఉపాధ్యక్షుడు కదం బాబు,సైద్ కద్దుస్, వికాస్ ,ప్రధాన కార్యదర్శి గదేవాడ్ శివ,సహాయ కార్యదర్శులు నగేష్,గంగా,సావిత్రి,విజయ లక్ష్మి ,ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఓటు వేసి గెలిపించగలరు

**ప్రజాపక్షం/నిజామాబాద్** :జిల్లా స్టాఫర్ కర్క రమేష్ ప్రెస్‌క్లబ్ ఎన్నికల్లో జాయింట్ సెక్రటరీ (3)గా పోటీ చేస్తున్నా. మీ అమూల్యమైన ఓటు నాకు వేసి గెలిపించగలరని ప్రార్థిస్తున్నాను. నేను అందరి పక్షాన పోరాడుతూ, సమన్యాయం చేస్తానని, కుల, మత, ధనిక బేధం చూపకుండా వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తానని, అర్హులైన వారికి సంక్షేమ ఫలాలు అందేలా పోరాడుతానని, అందరిని కలుపుకుని పోతానని హామీనిస్తున్నాను.

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు భీమ్‌గల్ విద్యార్థిని

**ప్రజాపక్షం/భీమ్‌గల్**:శ్రీసరస్వతి విద్యామందిర్ భీమ్‌గల్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బాశెట్టి మాన్విక ముచ్కూర్ విద్యార్థి ఇటీవల నిజామాబాద్‌లో ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి సబ్‌జూనియర్ (అండర్14) ఖోఖో పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక కావటం జరిగింది. ఈ సందర్భంగా ఇట్టి విద్యార్థిని పాఠశాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు, ప్రధానాచార్యులు ఉపాధ్యాయబృందం అభినందించారు.

## వైద్య,పోలీసు రంగాల్లో విశేష సేవలు

**ప్రజాపక్షం/సారంగాపూర్**:వైద్య వృత్తితో పాటు పోలీస్ శాఖలో సమాజ సేవలో విశేష సేవలందిస్తూ ఉత్తమ వైద్యాధికారిగా గుర్తింపు పొందిన డాక్టర్ వేణుగోపాలకృష్ణకు ఆడెల్లి మహా పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక గౌరవం లభించింది.సోమవారం ఆయన ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా ఆలయ పూజారులు,పోలీస్ సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు.డాక్టర్ వేణుగోపాలకృష్ణ వైద్య సేవలతో పాటు కళారంగంలోనూ తనదైన ముద్ర వేశారు.ఆయన రూపొందించిన లఘు చిత్రాలకు గాను గతంలో జాతీయ,రాష్ట్ర,జిల్లా స్థాయి అవార్డులతో పాటు ప్రతిష్టాత్మకమైన నంది పురస్కారాలు కూడా లభించాయి.ఒక వైపు పోలీస్ శాఖలో వైద్యుడిగా సేవలందిస్తూనే,మరోవైపు న్యాయ,సామాజిక రంగాల్లో ఆయన అందిస్తున్న సహకారం అభినందనీయమని ఈ సందర్భంగా ఆలయ అర్చకులు,పోలీసులు కొనియాడారు.ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో డాక్టర్ వేణుగోపాలకృష్ణ చేత ప్రత్యేక పూజలు నిర్వహించి,అమ్మవారి పూజా సామాగ్రిని అందించి గౌరవ పూర్వక సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో వేణుగోపాలకృష్ణతో పాటు నీలిమ,ఉదయచంద్ర,అభిషేక్,సారంగాపూర్ పోలీస్ సిబ్బంది.పూజారులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తత

**ప్రజాపక్షం/లోకేశ్వరం**:లోకేశ్వరం మండలం ఎస్ఐ అశోక్ డిసెంబర్ 31 వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని తెలుపుతూ సైబర్ నేరగాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని 31 వేడుకల్లో భాగంగా గుర్తుతెలియని సైబర్ క్రైమ్ నేరగాళ్లు అకౌంట్ వివరాలు అడిగిన ఏదైన లింకు ఓపెన్ చేయమన్న ,ఓటిపి చెప్పమన్న అకౌంట్ వివరాలు ఇలాంటివి చెప్పకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తదితర సూచనలు తెలిపారు.

## చైనా మాంజా అమ్మడం నిల్వ చేయడం నిషేధం

**ప్రజాపక్షం/బాల్కొండ**:మండలపరిధిలో చైనా మాంజాను అమ్మడం, నిల్వ చేయడం ఉపయోగించడం పూర్తిగా నిషేధించబడిందని ఎస్ఐ ఒక ప్రకటనలో తెలిపారు. చైనా మాంజాతో మనుషులు, పక్షులు, పశువులు తీవ్రంగా గాయపడటంతో పాటు ప్రాణనష్టంసంభవించే ప్రమాదముంది. ద్విచక్ర వాహనదారులకు అది అత్యంత ప్రమాదకరమైంది. పర్యావరణానికి కూడా ఇది తీవ్రమైన హానిని కలిగిస్తుంది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చైనా మాంజా అమ్మకం, వినియోగం చట్టవిరుద్ధం. మండల పరిధిలో ఎవరైనా చైనా మంజాను అమ్మినా, వాడినా లేదా నిల్వ చేసినా, వారిపై చట్టప్రకారంచ ర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలందరూ పోలీసుశాఖకు సహకరించి సురక్షితంగా పండగను జరుపుకోవాలని కోరారు.

## జవారే అరవింద్ కుటుంబానికి అండగా ఉంటాం

మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ రావు పటేల్



**ప్రజాపక్షం/తానూర్** :ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన భోస్లా గ్రామానికి చెందిన ఆర్.ఎం.పి డాక్టర్‌ప జవారే అరవింద్,కుటుంబాన్ని ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్ చా ర్జ్,మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ రావు పటేల్ సోమవారం పరామర్శించారు.అరవిందా అకాల మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, కన్నీటి పర్యంతమైన కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీతో పాటు వ్యక్తిగతంగా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.అరవింద్ మృతితో ఆ కుటుంబం ఉపాధి కోల్పోయినందున,ఆయన భార్యకు తక్షణమే అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన ఉద్యోగం కల్పించాలని సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు.అలాగే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భోజారాం పటేల్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ చంద్రే,మాజీ వైస్ ఎంపీపీ చంద్రకాంత్ యాదవ్,మధు పటేల్,దేవిదాస్,కేశవ్ పోతన్న,సహా పలువురు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాఫ్ట్‌బాల్ పోటీల్లో ముచ్కూర్ క్రీడాకారుడికి బంగారు పతకం

**ప్రజాపక్షం/నిజామాబాద్** :మండలంలోని ముచ్కూర్ గ్రామ,జెడ్పిహెచ్ఎస్‌లో చదువుతున్న నర్మల మనువర్ధన్ మెదక్ జిల్లా మనోహరబాద్‌లో జరిగిన పదవ రాష్ట్ర సబ్‌జూనియర్ సాఫ్ట్‌బాల్ బాలుర ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని మనువర్ధన్ జట్టులో విజయానికి కృషి చేసి బంగారు పతకం అందుకున్నాడు. ఈ సందర్భంగా పాఠశాల వ్యాయామ (పిఇటి), హెచ్ఎం రమేష్ గ్రామసర్పంచ్ కొడిగెల శ్రీనివాస్ తన ప్రతిభకు అభినందించారు. కార్యక్రమంలో సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ గంగామోహన్, జిల్లా కోచ్‌లు అనికేత్, నరేష్, పాఠశాల ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి సహకరించండి



**ప్రజాపక్షం/నేరడి–గొండ** :మండలంలోని గుత్పాల గ్రామ అభివృద్ధికి సహకరించాలని సోమవారం సర్పంచ్ పెందురు లక్ష్మి భీమరావు,ఉపసర్పంచ్ రమ సురేష్ లతో కలిసి మండల అభివృద్ధి అధికారి,తహసిల్దార్,సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్,లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ నూతన పాలకవర్గం ఎన్నికైన సందర్భంగా గ్రామ సమస్యలను అధికారులకు విన్నవించడం జరిగిందని అధికారులు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి సహకరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు సీడం హనుమంతు,గస్కంటి కిష్టయ్య,కొండ రాజేందర్,గేడెం యుగంధర్,గేడెం లక్ష్మణ్,సింగారం లస్మన్న,కనక దేవ రావు,తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ కార్యదర్శికి ఉత్తమ సెక్రటరీ అవార్డు

ప్రజాపక్షం/బోధన్:నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం పెంటాకలాన్ గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉత్తమ సహకార సంఘంగా ఎంపికైన సందర్భంగా అంతర్జాతీయ సహకార సంవత్సరం వేడుకల సందర్భంగా రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు బోధన్ మండలం పెంటాకలాన్ సంఘం సెక్రెటరీ షేక్ బాబాకు, ఉత్తమ సెక్రెటరీ అవార్డును అందచేశారు. రైతు సంక్షేమం, ఆర్థిక క్రమశిక్షణ, పారదర్శక పరిపాలన, సేవల విస్తరణలో సంఘం చూపిన ప్రతిభను గుర్తించి ఈ గౌరవం లభించినట్లు నిర్వాహకులు తెలిపారు. రైతులకు సకాలంలో రుణాల పంపిణీ, ఆర్థిక సహాయం, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థ అమలులో పెంటాకలాన్ పీఏసీఎస్ ముందంజలో ఉన్నందుకు మంత్రి ప్రశంసించి అవార్డు అందచేశారని షేక్ బాబా తెలిపారు. ఈ విజయం పాలక మండలి సభ్యులు, ఉద్యోగులు, రైతుల సమిష్టి కృషి ఫలితమన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి



ప్రజాపక్షం/బోధన్:ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సహాయ వాలంటీర్ ఆర్గనైజేషన్ కార్యదర్శి శివకుమార్ అన్నారు. రుద్రూర్ మండలం రాణంపల్లి సర్పంచిగా గెలుపొందిన కొండల్ వాడి శంకర్‌ను సోమవారం సహాయ వాలంటీర్ ఆర్గనైజేషన్ కార్యదర్శి వి.ఎం శివకుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సహాయ వాలంటీర్ ఆర్గనైజేషన్ కార్యదర్శి శివకుమార్ మాట్లాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రజలు మీపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా ఎల్లవేళల వారి ఆకాంక్షలను నెరవేర్చాలన్నారు. గ్రామంలో పార్టీలకతీతంగా అందరిని కలుపుకొని గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ఆయన సూచించారు. రాజకీయాలు అనేవి ఎన్నికలు పూర్తయ్యే వరకు ఉండాలే తప్పా కక్షలు పెంచుకొని పోటీ చేసిన వాళ్లను శత్రువులుగా చూడరాదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రుద్రూర్ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, పెద్దలు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నట్టల మందును సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాపక్షం/పెంచికలపేట్:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ద్వారా మేకలకు, గొర్రెలకు ఆరోగ్యంగా ఉండేందుకు ఉచితంగా పంపిణీ చేస్తున్న నట్టల మందును సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ అల్లూరి రాజేశ్వరి రాజు కోరారు. మండలంలోని అగర్ గూడ గ్రామంలో నట్టల మందు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నట్టల మందు వినియోగంతో పశువుల్లో ఉండే పురుగులు నివారించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి రాకేష్, సిబ్బంది శివ, శేఖర్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం ఆనందంగా మొదలవ్వాలి

### కాగజ్ నగర్ డిఎస్‌పి వాహిదుద్దీన్



ప్రజాపక్షం/ కాగజ్ నగర్:ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పోలీస్ శాఖ పక్కా కార్యాచరణతో ముందస్తు చర్యలు చేపడుతుందని కాగజ్ నగర్ డిఎస్పీ వాహిదుద్దీన్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. నూతన సంవత్సరం ఆనందంగా ప్రారంభం కావాలి తప్ప నిర్లక్ష్యం వల్ల విషాదంగా మారకూడదని సూచించారు. డిసెంబర్ 31న సాయంత్రం 6 గంటల నుంచి పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. పోలీసుల అనుమతి లేకుండా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించరాదని, అధిక శబ్దాలతో డిజెలు పెట్టి ఇబ్బంది కలిగిస్తే సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, సైలెన్సర్లు తొలగించి శబ్ద కాలుష్యం చేయడం వంటివి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గంజాయి విక్రయాలు, మహిళల పట్ల అసభ్య ప్రవర్తనపై నిఘా ఉంటుందని వెల్లడించారు. మైనర్లు వాహనాలు నడిపితే వారి సంరక్షకులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని, ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

## యూ డైస్‌లో అన్ని సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తి



ప్రజాపక్షం/బోధన్:యూ డైస్ ప్లస్‌లో అన్ని మాధ్యమాల సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని బోధన్ ఎంఈఓ నాగయ్య అన్నారు. సోమవారం బోధన్‌లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల, కళాశాలల హెచ్‌ఎంలు, కరస్పాండెంట్లకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జేసీలో ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఇఓ నాగయ్య మాట్లాడారు. మాక్ టెస్ట్‌కు సంబంధించిన వివరాలను తెలియచేశారు.ప్రతి మేనేజ్‌మెంట్ పరిధిలోని మూడవ తరగతి విద్యార్థులందరికీ ఈ పరీక్షలకు సంసిద్ధులు చేయాలని తెలిపారు. స్కెట్ వెబ్‌సైట్ నుంచి మార్క్ టెస్ట్ పేపర్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని, జనవరి మొదటి వారం 2026లో మొదటి టెస్ట్, ఫిబ్రవరి లోపు మొత్తం మూడు పరీక్షలు నిర్వహించి,ఫిబ్రవరి 2026 నాడు ఫైనల్ అసెస్‌మెంట్ నిర్వహించాలని సూచించారు. విద్యార్థులను సమర్థంగా సిద్ధం చేసి, పరీక్షల నిర్వహణకు సంబంధించిన అన్ని రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా అన్ని మేనేజ్‌మెంట్లు తమ పరిధిలోని ఎస్‌సి, ఎస్‌టి, బిసి ఒబిసి విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను ఆన్‌లైన్‌లో నమోదు చేయించాలన్నారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించిన వివరాలను ప్రతిరోజు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌ను విజయవంతంగా నిర్వహించినందుకు ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జేసీ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు బాల చంద్రన్, బాయ్స్ కాంప్లెక్స్, ఆరిఫోద్దిన్, ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్లు కిషోర్ కుమార్, శ్రీనివాస్, చక్రవర్తి, హరి, హన్మంతు, నరేందర్, విజయరేఖ, యూసుఫ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు ప్రాంగణంలో నిషేధిత వస్తువుల కాల్చి వేత



ప్రజాపక్షం/బోధన్:సోమవారం బోధన్ పట్టణం న్యాయస్థాన సముదాయంలో అక్రమ చలామణిలో పట్టుబడిన చైనా మాంజా, పాన్ మసాలా, పేకాట కార్డులను అధికారికంగా కాల్చివేశారు. సమాజానికి ముప్పుగా మారుతున్న అక్రమ కార్యకలాపాలపై బోధన్ న్యాయవ్యవస్థ కఠిన వైఖరిని ప్రదర్శించింది. బోధన్ న్యాయశాఖ ప్రత్యేక జ్యుడిషియల్ మేజిస్ట్రేట్, ద్వితీయ శ్రేణి విశ్రాంత ముఖ్య పరిపాలనాధికారి శేషతల్ప సాయి ఆధ్వర్యంలో న్యాయ ప్రక్రియలు పూర్తి చేసి నిషేధిత వస్తువులను కాల్చి వేయడం జరిగింది. ప్రజారోగ్యాన్ని దెబ్బతీసే పాన్ మసాలా, ప్రాణాంతక ప్రమాదాలకు కారణమయ్యే చైనా మాంజా, అక్రమ జూదాన్ని ప్రోత్సహించే పేకాటలు సామాజిక శాంతి భద్రతలకు తీవ్ర ముప్పుగా మారుతున్నాయని ఈ నేపథ్యంలో న్యాయస్థానం తీసుకున్న చర్య అక్రమాలకు పాల్పడేవారికి గట్టి హెచ్చరికగా మారింది.

## చైనా మాంజా అమ్మినా, తయారుచేసినా హత్యా నేరం కింద కేసు నమోదు

### నిజామాబాద్ పోలీసు కమిషనర్

ప్రజాపక్షం/నిజామాబాద్అర్బన్:చైనా మాంజా అమ్మినా, తయారుచేసినా వారిపై హత్యా నేరం కింద కేసు నమోదు చేయబడుతుందని నిజామాబాద్ పోలీసు కమిషనర్ పి.సాయి చైతన్య ప్రకటన ద్వారావెల్లడించారు. చైనా మాంజా వలన ఎవరైనా వ్యక్తులకు ప్రాణహాని కలిగితే వారిపై హత్యా నేరం కింద కేసు నమోదు చేయబడుతుందని పోలీసు కమిషనర్ హెచ్చరించారు. నిజామాబాద్ జిల్లా పోలీసు కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని ప్రజలకు తెలియజేయునది ఏమనగా చైనా మాంజా వాడకం వలన ప్రజలకు, జంతువులకు ప్రమాదం వాటిల్లే ప్రమాదం ఉంది. ఈ చైనా మాంజా వలన ఎవరైనా వ్యక్తులకు ప్రాణహాని కలిగితే వారిపై హత్య నేరం కింద కేసు నమోదు చేయడం జరుగుతుంది. కావునా ఎవరైనా చైనా మాంజా నిలువ ఉంచినా, ఎవరైనా చైనా మాంజ తయారుచేసినా, ఎవరైనా చైనా మాంజా అమ్మినా లేదా అమ్మడానికి ఎవరైనా ప్రోత్సహించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకొనబడును. కావున కొంతమంది ఇప్పటికే హైదరాబాద్ నుండి నిజామాబాద్‌కు చైనా మాంజా తరలించినట్టు పోలీసులకు సమాచారం ఉంది. అట్టి చైనా మాంజా సంబందిత పోలీసు స్టేషన్‌లో అప్పగించాలి, లేదా కాల్చి వేయాలని సూచించారు. ప్రజలు ఇటు చైనా మాంజా అమ్ముతున్న సమాచారాన్ని తమ పరిసర ప్రాంతంలోని పోలీసు స్టేషన్‌లో కానీ లేదా డయల్ 100కు కాల్ చేయగలరు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయన్నారు.

## చిన్న వయసులో గిన్నిస్ రికార్డు పొందిన సమన్విత



ప్రజాపక్షం/లోకేశ్వరం:హైదరాబాదులో భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి కళావైభం 2 ద్వారా గిన్నిస్ రికార్డు ప్రదర్శనలో భాగంగా నిర్మల్‌లోని దివ్య నగర్ కు చెందిన మంగళారపు సమన్విత పాల్గొని చిన్న వయసులోనే గిన్నిస్ రికార్డులో స్థానం పొందడం జరిగింది.నానమ్మ శ్రీమతి మంగళారపు కళావతి ప్రోత్సాహంతో,చిన్నప్పటినుండి నృత్యంపై ఉన్న మక్కువతో గురువు శ్రీమతి ఏలేటి అంజలి రెడ్డి శిక్షణలో అతి తక్కువ సమయంలో ఇంతటి స్థాయికి ఎదిగినట్లుగా తెలుపుతూ..భవిష్యత్తు లో మన సంస్కృ తి సాంప్రదాయాన్ని కాపాడుతూ మంచి నృత్యకారినిన ఎదుగుటనే తన ఆశయంగా పేర్కొన్న సమన్విత నిర్మల్ లోని బచ్చన్ స్కూలులో 5వ తరగతి సమన్విత చదువుతుంది.

## నూతన సర్పంచ్, వార్డ్ సభ్యులకు ఘన సన్మానం



ప్రజాపక్షం / కాసిపేట:కాసిపేట మండలం సోనాపూర్ గ్రామానికి చెందిన బాధుగూడెంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అర్క మహేందర్, ఉప సర్పంచ్ కోర్వేత శంకర్, వార్డ్ సభ్యులకు గ్రామస్తులు ఘనంగా సన్మానం చేశారు. గ్రామ అభివృద్ధి ప్రజా సంక్షేమం దిశగా కొత్త పాలకవర్గం కృషి చేయాలని ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు అద వసంత్, పెంద్రం పతుబాయి, గెడం శంకరమ్మ, అర్క శంకర్, కనక మౌనిక, కొలకని శేఖర్, పుస్నక అరుణ, ఆత్రం మారుతి, పంచాయతీ కార్యదర్శి రాము, యువతీ యువకులు, గ్రామ పెద్దలు కనక మీరు, కనక మహేష్, బక్క రాజన్న, చహ్కటి జైతు, కనక మనుకు, వెడ్మ తిరుపతి, కుడ్మెత విజయ్, కనక రాము తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నాణ్యతపై విచారణ

ప్రజాపక్షం / జన్నారం:జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామం నుండి జన్నారం వరకు వేసిన నూతన రోడ్డుపై ఆర్ అండ్ బి అధికారులు విచారణ జరిపించాలని పోనకల్ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు బాలసాని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఖానాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు కవ్వాల్ నుండి పోనకల్ వరకు వేసిన రోడ్డును పరిశీలించి కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అయిందని పేర్కొన్నారు. తక్షణమే ఆర్ అండ్ బి అధికారులు స్పందించి నాణ్యతపై విచారణ జరపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సులువ జనార్ధన్, సిటీమల్ల భారత్, మున్వర్ అలి ఖాన్, జాడి గంగాధర్, యూసఫ్, శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్అండ్‌బి కార్యాలయానికి మార్చిన డిఎల్‌పిఒ ఆఫీస్

ప్రజాపక్షం/బోధన్:బోధన్ పట్టణంలోని డివిజనల్ పంచాయతీ కార్యాలయం పట్టణంలోని ఆర్అండ్‌బీ కార్యాలయానికి మార్చడం జరిగింది. సోమవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, డీఎల్‌పీఓ నాగరాజుతో కలిసి పూజలు నిర్వహించి కార్యాలయాన్ని ప్రారంభించారు. గతంలో ప్రైవేట్ స్థలంలో ఉన్న కార్యాలయం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్అండ్‌బీ భవనానికి మార్చడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కిషోర్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## ధాత్రిక లింగన్న సేవా గుణానికి పట్టణ ప్రజల నీరాజనం

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:చేసేది ప్రైవేట్ రైస్ మిల్లులో సాధారణ ఉద్యోగమే అయినా,సేవ చేయడమే తన జీవన విధానంగా మార్చుకుని ఆదర్శంగా నిలుస్తున్నారు.ధాత్రిక లింగన్న,రోజంతా మిల్లులో కష్టపడి పని చేసి అలసిపోయినా,ఎవరికైనా ఆపద వచ్చిందని తెలిస్తే చాలు,విశ్రాంతిని పక్కనపెట్టి సహాయం చేయడానికి ముందుండటం ఆయన ప్రత్యేకత,సమాజ సేవనే నిజమైన సంపదగా భావిస్తూ ఆయన చేస్తున్న నిస్వార్థ పనులు నేడు అందరి మన్ననలు పొందుతున్నాయి.ముఖ్యంగా మరణాలు సంభవించిన పేద కుటుంబాలకు లింగన్న కొండంత భరోసాగా నిలుస్తున్నారు.విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడమే కాకుండా,అంత్యక్రియల నుంచి కర్మకాండల ఏర్పాట్ల వరకు అన్ని పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నారు.ఉద్యోగం చిన్నదా పెద్దదా అనేది ముఖ్యం కాదని,సేవ చేయాలనే మనసు ఉంటే ఏదైనా సాధ్యమని ఆయన తన ఆచరణ ద్వారా నిరూపిస్తున్నారు.లింగన్న నిస్వార్థ సేవలను గుర్తించిన బెస్తవార్ పేట మంజరి సంఘం ప్రతినిధులు,సోమవారం ఆయనను శాలువా,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ...సామాన్య ఉద్యోగి అయి ఉండి కూడా సమాజం పట్ల బాధ్యతగా మెలగుతున్న లింగన్న సేవలు యువతకు ఆదర్శమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మంజరి సంఘం ప్రతినిధులు,పట్టణ ప్రముఖులు,యువత పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు హౌస్ అరెస్ట్



**ప్రజాపక్షం/తిర్యాణి:**పెండింగ్ బిల్లుల సాధన కోసం అసెంబ్లీ ముట్టడికి మాజీ సర్పంచ్‌లు సిద్ధపడుతున్నారన్న సమాచారంతో గడలపల్లి మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు మడావి గుణవంత్‌రావును సోమవారం ఉదయం తిర్యాణి పోలీసులు హౌజ్ అరెస్ట్ చేశారు. అనంతరం ఆయనను పోలీస్ స్టేషన్‌కు తరలించి విడుదల చేశారు. ఈ సందర్భంగా గుణవంత్‌రావు మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు చెల్లించకుండా తమ ఆవేదన వెలిబుచ్చే హక్కును ప్రభుత్వం కట్టడి చేస్తోందని మండిపడ్డారు. పోలీసులను ఉపయోగించి తమ ఉద్యమాన్ని అడ్డుకోవడం తగదని హితవు పలికారు. సమస్యలను పరిష్కరించకుండా నిరసనలను అణచివేయాలని చూడడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చర్యపై జిల్లాలోని ఇతర మాజీ సర్పంచ్‌లు అసంతృప్తి వ్యక్తం చేశారు.

## గిన్నిస్ రికార్డు సాధించిన గిరిజన విద్యార్థిని

**ప్రజాపక్షం/కాసిపేట:**హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో పాల్గొని దేవాపూర్ నాయకపుగూడకు చెందిన గిరిజన



విద్యార్థిని సంస్కృతి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు సంపాదించారు. భారత్ ఆర్ట్స్ అకాడమీ, తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 27న 5700 మందితో కూచిపూడి కళా వైభవం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్కృతి తల్లిదండ్రులు కలవేణి లలిత, శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు వివిధ కళానైపుణ్యాలు ఉండాలని అన్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉంటేనే కళలలో రాణిస్తారని తెలిపారు. ప్రస్తుతం సంస్కృతి మందమర్రి శ్రీ సాయి నాట్య కళానిలయంలో శిక్షణ పొందుతుందని చెప్పారు. గిన్నిస్ రికార్డు సాధించిన సంస్కృతిని పలువురు ఆదివాసి సంఘం నాయకులు, గ్రామ పెద్దలు అభినందించారు.

## దేవాపూర్ ఎస్ఐకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/కాసిపేట:**కాసిపేట మండలంలోని దేవాపూర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ గంగారానికి తాటిగూడ గ్రామ సర్పంచ్ మడావి వెంకటేష్ శుక్రవారం ఘనంగా సన్మానం చేశారు. గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొనేలా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎస్ఐ తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ క్రమంలో ఎస్ఐకి శాలువా కప్పి పూలమాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటిగూడ సర్పంచ్ మడావి వెంకటేష్, గ్రామ పటేల్ మేకల చంద్రయ్య, తుంగగూడ వార్డ్ మెంబర్ గుండవేని శేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల నాగేష్, చంచు జనార్థన్,నేరెళ్ల నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## గిన్నిస్ రికార్డులో శ్రీ నందిని నృత్యాలయం విద్యార్థులు



**ప్రజాపక్షం/మంచిర్యాల:**హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ నందిని నృత్యాలయం విద్యార్థులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు దక్కించుకున్నారు. ఈనెల 27న రాత్రి కూచిపూడి కళా వైభవం 2 పేరుతో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 5700 మంది కళాకారులతో ఒకేసారి కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ భాగవతుల సేతురాం హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో మంచిర్యాల జిల్లాకు చెందిన శ్రీ నందిని నృత్యాలయం గురువు, అబ్దుల్ కలాం ఎక్సలెన్స్ అవార్డ్ గ్రహీత అన్నం కల్పన శిష్య బృందం 30 మంది విద్యార్థులు పాల్గొని నృత్యంలో ప్రతిభ కనబరిచారు. అనంతరం రాష్ట్ర గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధి స్వప్నిల్, రాష్ట్ర యువజన సర్వీసులు క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి చేతుల మీదుగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్‌ను అందుకున్నారు. నర్తకినులు గిన్నిస్ రికార్డులో చోటు సంపాధించుకోవడంపై జిల్లా వాసులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివ సేనారెడ్డి, ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కాల్వ సుజాత, భారత్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షురాలు లలిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో సేవా దృక్పథం పెంపొందాలి



**ప్రజాపక్షం/ జన్నారం :**జన్నారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో కిష్టాపూర్ గ్రామ పం చాయతీలో నిర్వహించిన జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ఎస్) ఏడు రోజుల శీతాకాల శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ శిబిరంలో ప్రపంచ యోగా దినోత్సవం, వై ద్య శిబిరం, ఆర్థిక అక్షరాస్యత, సైబర్ మోసాలపై అవ గాహన, మారకద్రవ్యాల వినియోగం యువతపై చూపే ప్ర భావం వంటి అంశాలపై పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎఫ్‌డిఓ రామ్మోహన్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు గ్రామ పరిసరాలపై అవగాహన పెరుగుతుందని, వారిలో సేవా దృక్పథం పెంపొందుతుందని అన్నారు. సర్పంచ్ వాసల నరేష్ మాట్లాడుతూ విద్యార్థులలో సేవా దృక్పథంతో పాటు నాయకత్వ లక్షణాలు పెరగడానికి ఈ కార్యక్ర మాలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపల్ పి శ్రీనివాస్, వార్డు సభ్యులు ముంజంపెల్లి సాయి, చౌక మహేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బర్ల కరుణాకర్, సాయి కుమార్, యువ చైతన్య అసోసియేషన్ సభ్యులు అంకం మహేష్, ఉల్వకాణి మల్లేష్, హనుమండ్ల నాగరాజు, గట్టు మహేష్, సిరిమిల్ల భాస్కర్, పెట్టేం రమేష్, పంచాయతీ కార్యదర్శి తోట మహేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో రెగ్యులర్ వార్డెన్, హెచ్‌ఎంలను నియమించాలి



**ప్రజాపక్షం/మంచిర్యాల :**మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో రెగ్యులర్ వార్డెన్లను, హెచ్‌ఎంలను నియమించాలని యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిట్టపల్లి తిరుపతి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఉట్నూర్ ఐటిడిఎ ప్రాజెక్టు ఆఫీసర్ యువరాజ్ మర్మట్‌కు గ్రీవెన్స్ లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఆశ్రమ పాఠశాలల్లో రెగ్యులర్ వార్డెన్లు లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇన్‌చార్జ్ విధానాన్ని రద్దు చేసి పూర్తిస్థాయి ప్రధానోపాధ్యాయులను, వార్డెన్లను నియమించాలని కోరారు. విద్యార్థుల భద్రత కోసం 24 గంటల పర్యవేక్షణ వ్యవస్థ అమలు చేయాలని, భోజన నాణ్యతను మెరుగుపరచి మెనూను కఠినంగా అమలు చేయాలని సూచించారు. ప్రతి పాఠశాలలో శాశ్వత వైద్య సదుపాయాలు, ఫస్ట్‌ఎయిడ్, ఆరోగ్య తనిఖీలు నిర్వహించాలని, తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని పేర్కొన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సిబ్బంది నియామకాలు చేపట్టాలని, సిసి కెమెరాలు, రాత్రి వాచ్‌మన్‌లను ఏర్పాటు చేసి డ్రాపౌట్స్ అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

## చెరువు కాలువను తొలగించిన కాంగ్రెస్ నేతలు

### ఆందోళనలో రైతులు

**ప్రజాపక్షం / చెన్నూరు:**చెన్నూరు మండలంలోని సోమనపల్లి గ్రామంలో చెరువు కాలువ స్థలంపై కన్నేసి కాలువనే ధ్వంసం చేసిన కాంగ్రెస్ నేతల తీరుపై ఆయకట్టు రైతులు సోమవారం ఆవేదన వ్యక్తం చేశారు. వందలాది ఎకరాలకు జీవనాధారమైన ఎర్రచెరువు నీటి కాలువను రాత్రికి రాత్రే జెసిబితో తొలగించి ఆనవాళ్లు లేకుండా చేశారని రైతులు మండిపడ్డారు. చెరువు నీటి ఆధారంగా సుమారు 300 ఎకరాల్లో రెండు పంటలు పండేవని, యాసంగి పంటల కోసం అప్పులు తెచ్చి నారు వేశామని, ఇప్పుడు కాలువ లేకపోవడంతో సాగు ప్రశ్నార్థకంగా మారిందని వాపోయారు. రెండేళ్ల క్రితం కొంత కాలువను తొలగించినా అధికారులు పట్టించుకోలేదని, ఇప్పుడైనా స్పందించి కాలువను పునరుద్ధరించకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ విషయమై చెన్నూరు ఇరిగేషన్ డిఇ వేణుగోపాల్ మాట్లాడుతూ కాలువ ధ్వంసంపై ఫిర్యాదు అందిందని, విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## జిల్లా స్థాయి అథ్లెటిక్స్‌లో గురుకుల విద్యార్థినికి స్వర్ణ పతకం

**ప్రజాపక్షం/ఎడపల్లి:**క్రీడల్లో పట్టుదల ఉంటే అద్భుతాలు సాధించవచ్చని ఎడపల్లి తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని మండలి వర్ధిని నిరూపించింది. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో వర్ధిని అద్భుత ప్రదర్శన కనబరిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఈ అథ్లెటిక్స్ పో టీల్లో వర్ధిని అండర్14 రన్నింగ్ విభాగంలో పాల్గొని గెలుపొంది ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఇటువంటి పోటీలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.

విద్యార్థిని సాధించిన ఈ ఘనతపై కళాశాల ప్రిన్సిపాల్ గంగా శంకర్ ప్రత్యేక హర్షం వ్యక్తం చేశారు. వర్ధినిని అభినందిస్తూ.., ఆమె క్రమశిక్షణ, పట్టుదలే ఈ విజయానికి కారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొని, వర్ధినికి శుభాకాంక్షలు తెలిపారు.

## జనవరి 9 నుండి 11 వరకు కేతేశ్వర కంకాలమ్మ జాతర

**ప్రజాపక్షం / జన్నారం :**జన్నారం మండల కేంద్రంలో సోమవారం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కమిటీ చైర్మన్ నర్సింగరావు మాట్లాడుతూ జనవరి 9, 10, 11 తేదీలలో స్వయంభు కేతేశ్వర కంకాలమ్మ జాతర నిర్వహించబడుతుందని తెలిపారు. జనవరి 9 శుక్రవారం శివలింగ సహిత హరిహర దేవతలకు పంచామృత అభిషేకాలు, తీర్థ ప్రసాదం, ధ్వజారోహణము ఉంటాయని చెప్పారు. 10వ తేదీ శనివారం శివలింగ సహిత హరిహర దేవతలకు పంచామృతాభిషేకాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. 11వ తేదీ ఆదివారం స్వామివారి 12వ వార్షికోత్సవ జాతర ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చిలువేరు నరసయ్య, పర్ల కనకయ్య, పిల్లి మల్లయ్య, రాజన్న, గోపాల్, అంజయ్య, రాములు, రాజన్న, రవి, పర్ల శంకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 5,6,7 తేదీల్లో పిడిఎస్‌యు రాష్ట్ర మహాసభలు

**ప్రజాపక్షం / కేరమేరి:**కేరమేరి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం పిడిఎస్‌యు రాష్ట్ర మహాసభల గోడ ప్రతులను మండల కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి మాట్లాడుతూ జార్జిరెడ్డి, జెసిఎస్ ప్రసాద్ స్ఫూర్తితో గత యాభై ఏండ్లుగా విద్యార్థుల సమస్యలపై పోరాడుతూ అనేక హక్కులు సాధించామని తెలిపారు. వరంగల్ నగరంలో జనవరి 5, 6, 7 తేదీల్లో జరిగే రాష్ట్ర మహాసభలకు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా నాయకురాలు రమ్య కుమారి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దీపక్ నాయక్, సంజన, ఉపాధక్షులు రాందాస్, సహాయ కార్యదర్శి జగదీష్, కోశాధికారి వెన్నెల, కమిటీ సభ్యులు పూజ, ఎల్లయ్య, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మినీ మేడారం జాతర ఏర్పాట్లు



**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :**కాగజ్ నగర్ పెద్దవాగు పంపు హౌస్ వద్ద జనవరి నెలలో నిర్వహించనున్న మినీ మేడారం సమ్మక్క–సారలమ్మ జాతర ఏర్పాట్లపై ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు తుమ్మ రమేష్ మాట్లాడుతూ జనవరి 28, 29, 30, 31 తేదీలలో జాతర జరుగుతుందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు సమర్ధవంతంగా చేయాలని సూచించారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నిర్ణయించారు. భక్తుల సౌకర్యమే లక్ష్యంగా అధికారులు, నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు సిపి రాజు కుమార్, ప్రధాన కార్యదర్శి పోలోజు శ్రీనివాస్, ట్రెజరర్ అవదుతా శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ పిరింసింగుల శ్రీనివాస్, బోమెల వెంకటేష్, దొంతమల్ల వెంకటేష్, కోట శంకర్, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన తొలిరోజే అభివృద్ధి పనులకు శ్రీకారం

**ప్రజాపక్షం /రెబ్బన :**గ్రామాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దడమే తన ప్రథమ లక్ష్యమని సర్పంచ్ అనుముల రాజేష్ అన్నారు. గ్రామ సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిరోజే ఆరాధ్య దైవం భీమన్న స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అభివృద్ధి పనులను ప్రారంభించారు. గ్రామంలోని బిటి రోడ్డుకు ఇరువైపులా రవాణాకు ఆటంకంగా మారిన పిచ్చిమొక్కలు, కలుపు చెట్లను ట్రాక్టర్‌తో శుభ్రం చేయించారు. బాటసారులకు, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా రహదారుల వెంబడి పారిశుధ్య పనులపై దృష్టి సారించామని తెలిపారు. గ్రామాభివృద్ధికి ఎప్పుడూ ముందుంటానని, గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడంలో అందరి సహకారం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కోడిప వెంకటేష్, మంజిలి గుండయ్య, గ్రామ యువత పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేత



**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియన్ కళాశాలలో పూర్వ విద్యార్థి వి.శ్రీనివాస్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు నలుమాచు హరిప్రసాద్, ఎం.కుమారస్వామి, జి.రమణారెడ్డి, బి.హరిప్రసాద్, డి.రమేష్, వి.రమేష్, వి.మహేష్, డి.భాగ్యలక్ష్మి, ఎం.సౌజన్య, డి.సత్యనారాయణ, జి.గణేష్, వి.రవిచరణ్, కె.రాకేష్‌లు తమ మిత్రుని జ్ఞాపకార్థం ఇంటర్ మొదటి సంవత్సరంలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ మేరకు ఘర్షకుర్తి సాయి శ్రీజకు రూ.1116, ఎం.ఈశ్వర్‌కు రూ.700, ఎ.సాత్విక్‌కు రూ.500, వై. శ్రీనిధికి రూ.500 నగదు ప్రోత్సాహంతో పాటు ఫండమెంటల్ ఆఫ్ మ్యాథమెటిక్స్ బుక్స్‌ను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎం.శరత్ చంద్ర ప్రకాష్, కళాశాల అధ్యాపకులు ఐలయ్య, శ్రీనివాస్, మనోహర్, స్వామి, శ్రీధర్, భరణి, సబితారాణి, రాజమౌళి తదితరులు న్నారు. శ్రీనివాస్ మిత్రబృందం తరపున పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల విద్యాధికారి ఎన్.హరిప్రసాద్ మాట్లాడుతూ తామంతా ఈ కళాశాలలలోనే చదువుకుని సమాజంలో మంచి స్థాయిలో పనిచేస్తున్నామని, విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత చెంది జీవితంలో స్థిరపడాలని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శరత్ మాట్లాడుతూ శ్రీనివాస్ మిత్రబృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత్ పరిషత్ జిల్లా కమిటీ ఎన్నిక

### అధ్యక్షుడిగా సట్టు కనకయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎండి.సమీఉల్లాకన్

 

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా కమిటీ ఎన్నికల్లో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా రెండవసారి సట్టు కనకయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎండి.షమీఉల్లాకన్, ఉపాధ్యక్షులుగా అనాసి. జ్యోతి, ఆర్థిక కార్యదర్శి రమణారెడ్డి, గౌరవ అధ్యక్షులుగా మల్యాల శంకరయ్య, గౌరవ సలహాదారు కే.సత్యనారాయణ, రాష్ట్ర ప్రతినిధిగా జి.రవి, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు ఎండి.అబ్దుల్లా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ టెట్ పండితులకు వారి భాషలలోనే నిర్వహించాలని,పెన్షనర్స్ కు బకాయిలు వెంటనే చెల్లించాలని, పెండింగ్ డీఏ లను వెంటనే ప్రకటించాలని, ప్రాథమిక పాఠశాలలో తెలుగు పండిత్ పోస్టులను మంజూరు చేయాలని, తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర కోశాధికారి ఎన్.బిక్షపతి,రాష్ట్ర ప్రతినిధి జహంగీర్,పలు భాష పండితులు ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## యువత ఉపాధి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

### ఇన్‌చార్జి అసిస్టెంట్ డైరెక్టర్ ఉదయకుమార్



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ఉపాధి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఇంచార్జ్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం ఉదయ్ కుమార్ అన్నారు. సోమవారం రోజున మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ అను అంశంపై వర్క్ షాప్ ను నిర్వహించారు. ఇందులో భాగంగా ఎం. ఉదయ్ కుమార్ అసిస్టెంట్ డైరెక్టర్ ఇంచార్జ్ ఎక్స్టెన్షన్ సెంటర్ కరీంనగర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉద్యోగాలపై ఆధారపడకుండా తామే ఒక కంపెనీని నెలకొల్పి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా కావలసిన నైపుణ్యాన్ని పెంపొందించడం కొరకు అవేర్నెస్ కార్యక్రమం దోహదపడుతుందని, అంతేకాకుండా ఉద్యమితా స్ఫూర్తి కలిగించడం, ఆత్మనిర్భరతా భావన పెంపొందించడం, మరియు నూతన వ్యాపార అవకాశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్ రెడ్డి సీఐటీడీ, ఎక్సటెన్షన్ సెంటర్ కరీంనగర్ మరియు రామకృష్ణ ,అసిస్టెంట్ మేనేజర్, ఎం ఎస్ ఎం ఇ కరీంనగర్, కళాశాల చైర్మన్ ఎ. నవీన్ కుమార్, కళాశాల డైరెక్టర్ ఎ. నవత, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తొడుపునూరి శ్రీనివాస్, అకౌంట్స్ ఆఫీసర్ పి. పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె. వెంకటేశ్వర్లు, రమ్య, అధ్యాపకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ డి.వేణు



ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని,అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి పట్టణం 25వ వార్డు ఉదయ నగర్ కు చెందిన ఎన్. జ్యోతి తనకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన ఎన్. కాంతమ్మ రాజయ్య దంపతులు తమ పెద్ద కుమారుడు, కొడెలు 20 సంవత్సరాల నుంచి బాగోగులు చూడడం లేదని, పోలీస్ స్టేషన్ నందు తప్పుడు కేసులు పెడుతున్నారని, తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.పాలకుర్తి మండలం రామారావు పల్లె గ్రామానికి చెందిన మల్లమ్మ ప్రభుత్వం తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని, పునాది వరకు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్నామని, 3 నెలలు గడిచిన బిల్లులు మంజూరు కావడం లేదని, తమ బిల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హౌసింగ్ అధికారకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా గాండ్ల మల్లేశం ఎన్నిక

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** డిసెంబర్ 28, 29 తేదీలలో హైదరాబాద్లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన తెలంగాణ ప్రజా ఫ్రంట్ (TPF) నాలుగవ రాష్ట్ర మహాసభల్లో పెద్దపల్లి జిల్లా బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గాండ్ల మల్లేషమును రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు గుమ్మడి కొమ్మరయ్య తెలిపారు.గాండ్ల మల్లేశం గతంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా పనిచేసి సంస్థ ఎదుగుదలకు,పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా పౌర, ప్రజాస్వామిక హక్కుల ఉద్యమాలలో పాల్గొన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికైన గాండ్ల మల్లేశం కు తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుమ్మడి కొమురయ్య, ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు కే.రాజు , ఎం. అంజన్న , బి.సుధాకర్ అభినందలు, శుభాకాంక్షలు తెలిపారు.

## కస్తూర్బా పాఠశాలకు మహర్దశ

### సర్పంచ్ సుదాటి రవీందర్ రావు

**ప్రజాపక్షం/ముత్తారం :** ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యత ప్రమాణాలతో పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తున్న పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలో కస్తూర్బా కళాశాలకు మహర్దశ రానుందని ముత్తారం సర్పంచ్ సుదాటి రవీందర్ రావు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల, కళాశాల, అంగన్వాడి సెంటర్ లను ఆకస్మిక తనిఖీ చేశారు. కళాశాలలోని రికార్డులను మౌలిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రవీందర్ రావు మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ కళాశాల అభివృద్ధి పనులకు డిఎంఎఫ్టి ద్వారా 35 లక్షల నిధులు మంజూరు అయ్యాయని అన్నారు.పాఠశాలలో,కళాశాల లోని మౌలిక సదుపాయాలు ప్రహరీ గోడ ఇతర అభివృద్ధి పనుల కొరకు నిధులను వెచ్చించడం జరుగుతుందని అన్నారు. కళాశాలలో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగిందని అన్నారు. మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని సూచించారు.అంగన్వాడి సెంటర్ లో నిర్వాహకులు ప్రభుత్వం నిబంధనలు పాటించాలని గర్భిణీలు బాలింతలకు పోషకాహార పంపిణీలు లోపం జరగకుండా చూడాలని అన్నారు. గ్రామాలను రెండు అంగన్వాడి సెంటర్లకు రెండు లక్షల చొప్పున నాలుగు లక్షల మంజూరయ్యాయని త్వరలోనే అధికారులు అంగన్వాడి అభివృద్ధి పనులు చేస్తారని అన్నారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమంలో కస్తూర్బా కళాశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అంగన్వాడి సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## రాగంపేటలో అధిక సంఖ్యలో మోదీ మన్‌కీబాత్ వీక్షించిన ప్రజలు



**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో ప్రతి నెల చివరి ఆదివారం వచ్చే మోడీ మన్‌కీ బాత్ రికార్డెర్ కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో ప్రజలు బిజెపి నాయకులతో కలిసి ఆదివారం రాత్రి పొద్దుపోయిన తర్వాత వీక్షించారు. బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఒకవైపు ఉపాధిహామీ పనిదినాలను వంద రోజుల నుంచి 125 రోజులకు పెంచితే కాంగ్రెస్ నాయకులు మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ ఎత్తవేస్తుందని ప్రచారం చేయడం హాస్యాస్పదమన్నారు. బిజెపి కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు స్థానిక తాజామాజీ ఎంపిటిసి సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్లాపూర్ మాజీ ఎంపిటిసి బత్తుల లక్ష్మినారాయణ, ఆర్నకొండ మాజీ ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య, బైరగోని కిట్టుగౌడ్, మొగిలి సారయ్య, తాటికొండ కుమార్, మేకల కనకయ్య, వార్డు సభ్యులు శిరవేణి, గుండె వెంకటేష్, గసికంటి రవి, గడ్డం రమేష్, శ్రీపాద రవీందర్, రాపల్లి శ్రీనివాస్, దయ్యాల శేఖర్, వెంకటరమణ, మొగిలి మహేష్, పొలవేణి సంతోష్, తమనవేణి శ్రీనివాస్, ఏలిగేటి సదయ్య, దుష్యంతరెడ్డి తదితరులున్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక చేయూత



**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి మండల కేంద్రానికి చెందిన పెద్దెల్లి సుధీర్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ ఆర్థిక చేయూతనందించి మానవత్వాన్ని చాటుకున్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5,000(ఐదు వేల రూపాయలు) ఆర్థిక సహాయం అందించారు. భవిష్యత్తులో వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ కొట్టె అశోక్, మాజీ పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి గౌడ్, ఎండి చాన్ పాషా, కళ్యాణపు శ్రీనివాస్, స్థానిక యువకులు పాల్గొన్నారు.

## విశ్రాంత సింగరేణీల ద్వితీయ ఆత్మీయ మహా సమ్మేళనం

**ప్రజాపక్షం/రామగిరి :** ఆల్ సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశ్రాంత సింగరేణి కార్మికుల ద్వితీయ ఆత్మీయ మహా సమ్మేళనం సోమవారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని సాయి రామ్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సమ్మేళనానికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో విశ్రాంత కార్మికులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎంపీఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ హాజరై మాట్లాడారు. విశ్రాంత కార్మికులు సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని, వారి సేవలు ఎప్పటికీ మరువలేనివని ఆయన పేర్కొన్నారు. విశ్రాంతి అనంతరం కూడా కార్మికుల సంక్షేమానికి సంబంధించిన సమస్యలపై సంఘం ద్వారా పోరాటం కొనసాగాలని సూచించారు.కార్యక్రమంలో సంఘ నాయకులు మాట్లాడుతూ, పెన్షన్, సీఎంపీఎఫ్, ఆరోగ్య సదుపాయాలు వంటి అంశాలపై ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ ఆత్మీయ సమావేశం ద్వారా పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ పరస్పర అనుబంధాన్ని మరింత బలోపేతం చేసుకున్నామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు, విశ్రాంత ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్లపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు

## బిసి హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్



**ప్రజాపక్షం/కరీంనగర్:** బీసీలకు విద్యా ఉద్యోగ రంగాల్లో స్థానిక సంస్థలలో 42 రిజర్వేషన్లు కల్పిస్తామని ఆర్థిక సామాజిక రంగాలలో ఆయో సామాజిక తరగతులకు మేలు జరిగే విధంగా అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్యలు డిమాండ్ చేశారు. సోమవారం రోజున బీసీ రిజర్వేషన్లు వెంటనే అమలు పరచాలని కోరుతూ, ప్రజావాణి లో డిఆర్ఓ వెంకటేశ్వర్లుకు బీసీ హక్కుల సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బుచ్చన్న యాదవ్,ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య మాట్లాడుతూ విద్య ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చేసినటువంటి చట్టాన్ని శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపించి ఏడు నెలలు గడుస్తున్నప్పటికీ కేంద్రం బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని 9వ షెడ్యూల్లో చేర్చకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి అపాయింట్మెంట్ తీసుకుంటామని అపాయింట్మెంట్ ఆర్డర్ రాగానే తెలంగాణ శాసనసభ్యులు రాజకీయ పార్టీల నేతలు అన్ని బీసీ సంఘాలను కలిసి సమావేశం ఏర్పాటు చేసి ఢిల్లీ తీసుకెళ్లి ప్రధాన మంత్రితో చర్చించి రిజర్వేషన్ల ఆమోదయానికి కృషి చేస్తామని చెప్పారని అది ఏ మాత్రం ఆచరణ కావడం లేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బిజెపి కేంద్ర మంత్రులకు, ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే ప్రధానమంత్రిని ఒప్పించి రిజర్వేషన్ అమలుకు తోడ్పడాలని లేకుంటే బీసీ సమాజం వారి వైఖరి పై ప్రజా ఉద్యమాన్ని లేవనెత్తుతుందని కటిక రెడ్డి బుచ్చన్న, పిట్టలసమ్మయ్యలు హెచ్చరించారు. ఈ వినతి పత్రం సమర్పించిన వారిలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కోశాధికారి పైడిపల్లి రాజు కార్యవర్గ సభ్యులు కే సదానందం, రేగుల కుమార్, జి.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి చక్కటి స్పందన



**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామెర రాంసుధాకర్ రావు జన్మదినం సందర్భంగా బిజేపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి చక్కటి స్పందన వచ్చింది. కరీంనగర్ సన్ రైజ్ ఆసుపత్రి వైద్య బృందంచే ఏర్పాటు చేసిన శిబిరంలో 350 మందికి ఈసీజీ,బీపీ,షుగర్ ఇతర పరీక్షలు ఉచితంగా నిర్వహించి వైద్యులు పరీక్షించి మందులను పంపిణీ చేశారు.అంతకుముందు స్థానిక శ్రీ లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో నాయకులు రాంసుధాకర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు గాజు భాస్కర్, తిరుమందాసు సత్యనారాయణ,మండల అధ్యక్షులు కుమ్మరి తిరుపతి, నాయకులు పిల్లి శ్రీనివాస్, ఎన్. సృజన్ రెడ్డి,బెజ్జారపు లవన్,వెనగందుల ప్రణీత్,తోట శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానం



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని చిల్వాకోడూర్ గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ దాసరి తిరుపతి గౌడ్ తో పాటు నూతన వార్డు సభ్యులకు,పంచాయతీ కార్యదర్శికి గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం తాజా మాజీ సర్పంచ్ కందుకూరి పద్మావతి రవీందర్ , మాజీ వార్డు సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ తిరుపతి గౌడ్ మాట్లాడుతూ గతంలో మీరు గ్రామానికి సేవ చేసినట్టుగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించి తన వంతు సహకారాన్ని అందజేస్తామన్నారు.నాపై నమ్మకంతో నాకు అత్యధిక మెజారిటీ ఇచ్చి నన్ను గెలిపించిన అన్న తమ్ముళ్లకు ,అక్క చెల్లెళ్లకు పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కందుకూరి పద్మావతి రవీందర్,నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు, కార్యదర్శి రవిరాజ్ ,కూన రాజేందర్ ,ఒరగంటి అనిల్ ,జంగం నాగయ్య ,అలీం,తొట్ల సురేష్ ,కాళీద్, గంధం నర్సయ్య,గొట్కూరి చంద్రయ్య ,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పల్లె దవాఖానకు ఫర్నీచర్ వెంటనే అందించాలి

## బిజెపి మండల కార్యదర్శి తాటికొండ కుమార్



**ప్రజాపక్షం/చొప్పదండి:** కేంద్ర ప్రభుత్వ పథకంలో భాగంగా గత నాలుగు సంవత్సరాల కింద నిర్మించిన పల్లె దవాఖానకు ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఫర్నిచర్ అందించకపోవడంతో చికిత్సకోసం వచ్చే గర్భిణులు, వృద్ధులు, బాలింతలు కూర్చోవడానికి కుర్చీలు లేక డాక్టర్లు, ఏఎన్ఎంలకు లేక ఇబ్బందులు పడుతున్నారని బిజెపి మండల కార్యదర్శి తాటికొండ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి ఫర్నిచర్ సమకూర్చక నిర్లక్ష్యం వహిస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సుమారు మూడు సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటికీ మండలంలోని ఏ ఒక్క పల్లె దవాఖానకు ఫర్నిచర్ సమకూర్చకుండా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నారన్నారు. తక్షణమే మండలంలోని పల్లె దవాఖాలన్నింటికీ ఫర్నిచర్తో పాటు కనీస పరికరాలు వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. రుక్మాపూర్ పల్లె దవాఖానకు రూ.5 వేలు విలువచేసే బెంచీలు, తదితర సామాగ్రిని అందజేసిన బిజెపి నాయకులు దొంతిసారపు సంపత్‌ను బిజెపి మండల కార్యదర్శి తాటికొండ కుమార్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రుక్మాపూర్ ఉపసర్పంచ్ కోటగిరి శ్రీనివాస్, వార్డు సభ్యులు పోలే మహేష్, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

# గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేస్తాం



**ప్రజాపక్షం /మల్లాపూర్ :** మేజర్ గ్రామపంచాయతీ మల్లాపూర్ ప్రజల అవసరాలకు అనుగుణంగా గ్రామపంచాయతీ పాలకవర్గం పని చేస్తుందని సర్పంచ్ చిట్యాల లక్ష్మ ణ్ అన్నారు.గ్రామంలో గత రెండు సంవత్సరాల క్రితం బోరు బావి చెడిపోయి అంత్యక్రియలకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతుండడంతో సోమవారం బోరు బావికి మరమ్మతులు చేపట్టి వాడుకలోకి తీసుకొచ్చారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని స్మశాన వాటికలో నీటి సౌకర్యం కల్పించినందుకు గ్రామస్తులు పాల్గొక సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఉప సర్పంచ్ సోమారెడ్డి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ వార్డు సభ్యులు రమేష్ కొంపల్లి రాకేష్ , ముత్యాల గంగారాజం,మొరపు గంగారాజం, ఎనిగంటి నరేష్ షబ్బీర్ రాజం ఏనుగు వెంకట్ రెడ్డి అల్లే చంద్రయ్య, కధర్కపు రాజేందర్ తదితరులున్నారు.

# శ్రీవెంకటేశ్వర కాలనీలో శ్మశాన వాటిక నిర్మించండి



**ప్రజాపక్షం/కరీంనగర్:**కరీంనగర్ నగర పాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూరు పరిధిలోని శ్రీవెంకటేశ్వర కాలనీ ఏర్పడి దాదాపు 30 సంవత్సరాలు కావస్తున్న నేటికీ ఇక్కడి ప్రాంతంలో చనిపోయిన వ్యక్తుల అంతిమ దహన సంస్కారాలు చేపట్టడానికి శ్మశాన వాటిక లేని దయనీయ పరిస్థితి ఉందని, వెంటనే శ్మశాన వాటిక నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని కోరుతూ, సోమవారం రోజున శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు చిందం నరసయ్య, బొంతల కళ్యాణ్ చంద్రలు ప్రజా వాణి లో ఫిర్యాదు చేశారు. అలాగే మున్సిపల్ కమిషనర్, ఎస్సారెస్పీ ఎస్ఈ, ఈఈ, మానకొండూరు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో వినతి పత్రం సమర్పించారు. ముఖ్యంగా శ్రీవెంకటేశ్వర కాలనీలో ఎవరైనా చనిపోతే దహన సంస్కారాలు చేపట్టడానికి స్మశాన వాటిక విషయంలో అనేక ఇబ్బందులు పడుతున్నామని, సమస్య పరిష్కారం కోసం 10 సంవత్సరాలగా ప్రజా ప్రతినిధులకు, అధికారులకు మొర పెట్టుకొని, అనేక విజ్ఞప్తులు చేసిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 30 ఏళ్లుగా తమ కాలనీలో చనిపోయిన వారి దహన సంస్కారాలను మా ఏరియాకు సమీపంలో ఉండే ఎల్ఎండి కాకతీయ కాలువ ఒడ్డున నిర్వహిస్తున్నామనీ, ముఖ్యంగా స్మశాన వాటికగా తాము ఉపయోగిస్తున్న ఇక్కడి ప్రాంతానికి నేటికీ సరైన వసతులు, సదుపాయాలు లేని కారణంగా అంతిమ దహన సంస్కారాలు చేపట్టే విషయంలో చనిపోయిన వ్యక్తుల బాధిత కుటుంబాలు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు. అలాగేకాల్వ పరిసర ప్రాంతాలలో వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు, స్థానికంగా నివాసముండే ప్రజలకు, మూడు మతాల (హిందూ, ముస్లిం, క్రిస్టియన్స్ )ల అంతిమ దహన సంస్కారాల కు వినియోగిస్తున్న కాకతీయ కాలవ కట్ట రహదారిని అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకొని, కట్ట పరిసర ప్రాంతాల్లో చెత్త చెదారం వేయకుండా చర్యలు తీసుకోగలరని ఈ సందర్భంగా వారు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# పంచాయతీ కార్మికుడికీ సర్పంచ్ సాయం

**ప్రజాపక్షం/అంతర్గాం :** అంతర్గాం మండలం గోలివాడ గ్రామ పంచాయతీ కార్మికుడు ఆనంద్ తన రెండు కిడ్నీలు పాడై చికిత్సకు ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఈ విషయం తెలిసి కార్మికుడికి ఆర్థిక సాయం అందించాలని ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ సూచన మేరకు గోలివాడ గ్రామ సర్పంచి కొలిపాక చంద్రారెడ్డి రూ.5,000లు ఆర్థిక సాయాన్ని ఆనంద్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోల రామ్మూర్తిగౌడ్, బొడ్డు లింగమూర్తి, యూత్ కాంగ్రెస్ నాయకులు కోడిపుంజుల రాజ్ కుమార్, బొడ్డు నరేష్, కాంపల్లి సంతోష్ పాల్గొన్నారు. అదేవిధంగా ఆనంద్ డయాలసిస్ చికిత్స చేయించుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఎవరైనా దాతలు ముందుకు వచ్చి అతడికి ఆర్థిక సాయం అందించాలని సర్పంచి చంద్రారెడ్డి కోరారు.

# పులి కోసం అడవిని జల్లెడపడుతున్న ఫారెస్ట్ అధికారులు

**ముత్తారం/ప్రజాపక్షం :** పెద్దపల్లి జిల్లా, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల అటవీ ప్రాంతం అటవీ ప్రాంతంలోకి పులి ప్రవేశించినట్లు ఫారెస్ట్ అధికారులకు అందిన సమాచారం మేరకు పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ మానేరు వాగు శివారు జయశంకర్ భూపాలపల్లి జిల్లా వెంచరామి మొరెంచ వాగు తో పాటు అడవి శ్రీరాంపూర్ అటవీ ప్రాంతంలో డీఎఫ్ శివయ్య ఆదేశాల మేరకు సెక్షన్ ఆఫీసర్ నర్సయ్య, అఫ్జల్, తిరుపతి, బీట్ ఆఫీసర్లు పవన్ తో పాటు ఫారెస్ట్ సిబ్బందిఈ పులి అడుగుజాడలు పట్టుకునేందుకు అధికారులు తీవ్రంగా శ్రమిస్తున్నారు.పులి సంచారాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. పులి సంచారాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ నిఘా పెంచినప్పటికీ పులి ఆచూకీ లభించ లేదని అటవీ అధికారులు తెలిపారు.

# అధికారులు తవ్వించారు.. ఇసుకాసురులు పూడ్చారు



**ప్రజా పక్షం/మల్లాపూర్ :** గోదావరి నదిలోకి దర్జాగా దారులు వేసుకొని ఇసుక అక్రమ రవాణా జరుగుతుండడంతో స్పందించిన అధికారులు ఇసుక అక్రమ రవాణా జరగకుండా ఏర్పాటు చేసుకున్న దారిలో కందకాన్ని తవ్వి అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించగా వారి ప్రకటనలు నీటి మూటలు గానే మిగిలిపోతున్నాయి. మొగలిపేట గోదావరి నదిలో ఇసుక శూరులు ఏర్పాటు చేసుకున్న దారిలో అధికారులు ట్రాక్టర్లు వెళ్లకుండా కందకం తవ్వించగా, అధికారుల నిబంధనలు మాకు పట్టవంటూ మీరు తవ్వితే మేము పూడ్చుకోలేమా అనే విధంగా అధికారులకు సవాల్ విసిరేలా కందకాని పూడ్చి దందాను సాగిస్తున్నారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జరిమానాలను విధిస్తామన్నా తాసిల్దార్ ఇప్పుడు ఇలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి మరి.

# రామగుండంలో విద్యుత్తు ప్లాంటు శంకుస్థాపన చేపట్టండి

## సిఎం, డిప్యూటీ సిఎంలకు ఎమ్మెల్యే మక్కన్ సింగ్ విజ్ఞప్తి



**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండంలో 1*800 మెగావాట్ల విద్యుత్ ప్లాంటు ఏర్పాటు విషయంలో ఇటీవల మంత్రి వర్గంలో కేబినెట్ నిర్ణయం తీసుకోవడం గొప్ప అభినంద విషయమని సోమవారం అసెంబ్లీ సమావేశాలలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ ప్రాంతానికి వీలైనంత తొందరగా వచ్చి ప్లాంటు ఏర్పాటుకు సంబంధించి శంకుస్థాపన చేయాలని ఆయన కోరారు. తద్వారా ఈ ప్రాంతంలో అర్హత కలిగిన యువతకు ఉపాధి కల్పించే అవకాశం ఉందని పేర్కొన్నారు. అదేవిధంగారామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధి వల్ల గౌడ కులస్తులు ఉపాధి కోల్పోయే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే చాలా వరకు గౌడ కులస్తులకు సంబంధించిన తాటి, ఈత చెట్లు పరిశ్రమల ఏర్పాటు కింద కనుమరుగయ్యాయని అన్నారు. అయితే వారి జీవనోపాధి కోసం సింగరేణి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుల సమీపంలో ఉన్న ఖాళీ ప్రదేశాలను అప్పగిస్తే తాటి, ఈత వనాలను ఏర్పాటు చేయడం వల్ల వారికి జీవనోపాధి కలిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ విషయంలో మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. సింగరేణిలో గత కొంతకాలం నుంచి పెండింగ్‌లో ఉన్న మారుపేర్ల బాధితులకు సంస్థలో వెంటనే ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. కార్మికుల వారసులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, వారికి సంబంధించిన విజిలెన్స్ ఎంక్వయిరీలు త్వరగా పూర్తిచేసి సంస్థలో ఉద్యోగం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ పెద్దలను కోరారు. ప్రధానంగా రాష్ట్రవ్యాప్తంగా విశ్వ బ్రహ్మణులకు సంబంధించి 50 ఏళ్ల వయసు నిండిన వారికి పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు. సూక్ష్మ పనులు నిర్వహించే వారు కంటి సమస్యలతో బాధపడుతున్నారని పేర్కొన్నారు. వారి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది పడకుండా 50 ఏళ్లకే పెన్షన్లు ఇవ్వాలన్నారు.అదేవిధంగా పుస్తె మట్టలు తయారు చేసేందుకు అవకాశం కల్పించాలని మక్కన్ సింగ్ కోరారు.

# ముక్కోటి వేడుకలకు సర్వం సిద్ధం



**ప్రజాపక్షం/ధర్మపురి :** ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీలక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో జరిగే ముక్కోటి ఏకాదశి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు సర్వం సిద్ధం చేశారు.మంగళవారం ప్రాతఃకాలం లో ప్రారంభమయ్యే ముక్కోటి వేడుకలకు హాజరయ్యేందుకు రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు భారీగా తరలిరానున్నారు. ముప్పురు స్వాముల మూలవిరాట్టులకు విశేష అభిషేక పూజలు నిర్వహించిన అనంతరం ఉదయం 3 గంటలకు పుష్పాలంకరణ చేసిన ప్రత్యేక వేదికపై ఉత్సవమూర్తుల స్వామి వారను ఆసీనులు చేసి అర్చకులు, వేదపండితులు విశేష పూజలు నిర్వహించనున్నారు. అనంతరం 5 గంటలకు శ్రీమఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సచ్చితానంద సరస్వతి స్వామివారిచే ప్రారంభించనున్న వైకుంఠద్వారం గుండా భక్తులు స్వామివారలను దర్శించుకొనున్నారు. ఏటా అత్యంత వైభవంగా జరుగనున్న ఈ వేడుకలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ఇచ్చిన ఆదేశాలతో ఆలయ ఈఓ సంకటాల శ్రీనివాస్, ట్రస్ట్ బోర్డ్ అధ్యక్షులు జక్కు రవీందర్, సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు.అదేవిధంగా జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు డీఎస్పీ రఘుచందర్ సూచనలతో సీఐ రాం నర్సింహారెడ్డి, ఎస్సైలు ప్రత్యేక బలగాలతో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా పట్టణంలో 36 గంటలపాటు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.ఏ ఒక్క వాహనాన్ని ఆలయ పరిసరాల వరకూ వెళ్లకుండా సిబ్బంది కి గట్టి ఆదేశాలు ఇచ్చారు.ముక్కోటి వేడుకల రద్దీకి అనుగుణంగా బారికేడ్లు ఏర్పాటు చేశారు. స్పెషల్ దర్శనం కోసం ఆలయం ముందు నుండి క్యూలైన్లు ఏర్పాటు చేయగా,సామాన్య దర్శనానికి గుడి వెనకనుండి భక్తులు వచ్చేలా ఏర్పాట్లు చేశారు. వేడుకలకై వచ్చే భక్తులకు సరిపడా లడ్డూ ప్రసాదాలు సిద్ధంచేశారు. దాతల ద్వారా ముద్రించిన క్యాలెండర్లను ఈ సందర్భంగా ఆవిష్కరించనున్నారు.మంత్రులు కొండ సురేఖ,అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్,ఎంపి గడ్డం వంశీకృష్ణ ఇతర ప్రముఖులు హాజరుకానున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# మెరుగైన సేవలు అందించి జిల్లాను ప్రగతి పథంలో ఉంచాలి

## నూతన జిల్లా వైద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ జి. సుజాత



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా నూతన వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ సుజాత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. వైద్య సిబ్బంది నూతన డిఎంహెచ్వో గా బాధ్యతలు స్వీకరించిన డా.సుజాత కు పుష్పగుచ్ఛాన్నీ అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత మాట్లాడుతూ వైద్య సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించి రాష్ట్రంలోనే జగిత్యాల జిల్లాను ప్రగతి పథంలో ముందుడేలా నడిపించాలని జగిత్యాల జిల్లా నూతన వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిగా డా.సుజాత కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డా.ఎన్.శ్రీనివాస్, ఆఫీస్ సూపర్టెండెంట్ నర్సింగరాజ్, ఏఎంఓ సత్యనారాయణ,ఎన్.హెచ్.ఎం, డిపిఓ రవీందర్, హెచ్ఈఓలు రాం కుమార్, శ్రీధర్, రాజేశం, హెల్త్ ఎడ్యుకేటర్స్ కటకం భూమేశ్వర్, తరాల శంకర్, సూపర్వైజర్లు శ్రీనివాస్, శ్యామ్, కుతుబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

**జగిత్యాల జిల్లా కలెక్టర్ ను కలిసిన డిఎంహెచ్వో డా.సుజాత :** జగిత్యాల జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి గా నియమితులైన డా.జి. సుజాత జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ను సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విధులు సమర్థవంతంగా నిర్వర్తించి వైద్య ఆరోగ్యశాఖకు గుర్తింపు తేవాలని జగిత్యాల జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. జి.సుజాత కు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.

# శ్రీరామపాద క్షేత్రంపై.. నేడు ఉత్తర ద్వార దర్శనం

**ప్రజాపక్షం/రామగుండం :** ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీరామపాద క్షేత్రమైన రాముని గుండాల కొండపై స్వయంభువుగా వెలసిన శ్రీ వేంకటేశ్వరస్వామి సన్నిధిలో ద్వీదశాబ్ద ముక్కోటి ఏకాదశి వేడుకలు మంగళవారం ఉదయం జరగనున్నాయి.స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం, సుదర్శన హోమం, శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం, కొండపై పల్లకి సేవా ద్వారా కోలాటం, భజన కీర్తనలతో ఉత్సవ విగ్రహాలను ఊరేగించనున్నారు. అన్నదానం కార్యక్రమం నిర్వహించనున్నారు. కొండపైస్వామి వారు వెలసిన చారిత్రక నేపథ్యం, ఇతిహాస ప్రాముఖ్యత గల రాముని గుండాల కొండ ప్రాముఖ్యతను అందరు తెలుసుకోవాలని ఆలయ అభివృద్ధి కమిటి ప్రధాన కార్యదర్శి మేడి తిరుపతి తెలిపారు. ఈ కొండపై త్రేతాయుగంలో శ్రీ రాముడు దండకారణ్యంలో సంచరించడంతో ఈ కొండ ఎంతో ఘనమైన చరిత్రాక నేపథ్యం కలదన్నారు. శ్రీ రాముడు నడయాడిన కొండ కనుక ఈ కొండ మీద నీటితో నిండిన గుండాలు ఉండటం తో రామ +గుండములుగా కాలక్రమేణా అది రామగుండంగా పేరు వచ్చిందన్నారు. రామగుండం పేరు మీదనే ఎన్నో పరిశ్రమల పేర్లు పిలువ బడుతున్నాయన్నారు. రాముని గుండాలకొండపై గత20 సంవత్సరాల క్రితం పశువుల కాపర్ల ద్వారా స్వామి భూమిలో చెట్ల పొదలు లోతైన కొన్ని బండరాళ్ళ మధ్య స్వయంభువుగా వెలసినారు..కొండపైకి వా హనములో వచ్చు భక్తుల కొరకు రాముని గుండాల ప్రక్కనుండి ఘాట్ రోడ్ కలదు. శ్రీనివాస కళ్యాణోత్సవంలో ప్రత్యేక రుసుము అంటూ ఏమి లేదని, దంపతులు మంగళహారతి, పూజ సామాగ్రితో పాల్గొనాలని మేడి తిరుపతి కోరారు.

# రోడ్డుకు అడ్డుగా ఉన్న చెట్లు తొలగించిన సర్పంచ్



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామ పరిధి ఆర్.అండ్.బి రహదారితోపాటు గ్రామానికి వెళ్లే దారులకు అడ్డుగా ఉన్న పిచ్చి చెట్లు, ముళ్లకంపలు దట్టంగా పెరిగిపోయి ప్రజలు రాకపోకలు సాగించేందుకు అడ్డంకిగా మారాయి.దీంతో నూతనంగా గెలిచిన మచ్చుపేట గ్రామ సర్పంచ్ చిలువేరి జ్యోతి లక్ష్మ ణ్ గ్రామపంచాయతీ సిబ్బందిచే రోడ్డుకు అడ్డుగా ఉన్న ముండ్ల పొదలను సోమవారం తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జ్యోతి లక్ష్మ ణ్ మాట్లాడుతూ..రోడ్డుపైకి చెట్ల కొమ్మలు వ్యాపించడంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని తన దృష్టికి వచ్చిందని, తరచూ పలు మార్లు ప్రమాదాలు జరుగుతుండడంతో వెంటనే గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జెసిబి తోపాటు కూలీలను ఏర్పాటు చేసి రోడ్డుకు ఇరువైపులా రహదారిపై వ్యాపించి ఉన్న పిచ్చి మొక్కలను, ముండ్ల చెట్ల కొమ్మలను కూలీలచే తొలగించారు. దీంతో రహదారి ఎప్పటిలాగా విశాలంగా మారడంతో పాటు దారి కనబడకుండా అడ్డంకిగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించడంతో వాహనదారులు, పాదాచారు సర్పంచ్ జ్యోతి లక్ష్మ ణ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కోమల సంధ్యతిరుపతి, కలవెన దేవరాజ్, పందిలా అంజి,ఆడిచెర్ల సాగర్,తోడేటి నాగరాజు,మలికార్జున్, శివ,యువజన నాయకులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# పారిశుధ్య నిర్వహణకు ప్రతీ ఒక్కరు సహకరించాలి

## సర్పంచ్ సూదాటి రవీందర్ రావు



**ప్రజాపక్షం/ముత్తారం :** పారిశుధ్య నిర్వహణ ప్రతి ఒక్కరూ సహకరించాలని ముత్తారం సర్పంచ్ సూదాటి రవీందర్ రావు అన్నారు. సోమవారం ఎంపీడీవో సురేష్ తో కలిసి పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని పలు వీధులను తిరుగుతూ పారిశుధ్య నిర్వహణపై గ్రామస్తులతో సర్పంచ్ రవీందర్ రావు మాట్లాడారు.పారిశుధ్య నిర్వహణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని, ప్రజారోగ్యం, పరిశుభ్రత, వ్యాధుల నివారణకు ఇది చాలా ముఖ్యం కాబట్టి, అందరూ తమ ఇళ్లు, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, తడి చెత్త, పొడి చెత్తను వేరు చేయడం, చెత్తను ఎక్కడ పడితే అక్కడ పారవేయకుండా గ్రామపంచాయతీ సిబ్బంది ట్రాక్టర్ ద్వారా ప్రతి ఇంటికి వస్తారు అని ఆ సమయంలో చెత్తను ట్రాక్టర్‌లో వేయాలని అన్నారు. సేకరించిన చెత్తను గ్రామపంచాయతీ సిబ్బంది వారు డంపింగ్ యార్డులలో వేయడం, కార్మికుల సేవలను గౌరవించడం ద్వారా పారిశుధ్య నిర్వహణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అప్పుడే స్వచ్ఛమైన సమాజం సాధ్యమవుతుందని అన్నారు.

# ఆర్థిక, అక్షరాస్యతపై అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల గొల్లపల్లి మండలంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు గొల్లపల్లి శాఖ నాబార్డ్ వారి సౌజన్యంతో వెనుగుమట్ల గ్రామ పంచాయితీ ఆవరణలో కళాజాత బృందం చే ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ అంజయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్క ఖాతాదారుడు ఎస్ బి ఐ ఇన్సూరెన్స్ పథకాన్ని కలిగి ఉండాలని ఖాతాదారుల చరవాణి (ఫోన్)కి గుర్తుతెలియని వ్యక్తులు బ్యాంకు సిబ్బంది అని మాట్లాడుతూ మీయొక్క ఖాతా, ఏటీఎం వివరాలు అడిగినప్పుడు ఖాతాదారులు చెప్పకూడదని తెలిపారు. డిజిటల్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ,ఏటీఎం పిన్ నెంబర్ ఎవరికి చెప్పకూడదని తెలిపారు .సైబర్ నేరగాళ్లు మీ ఫోన్‌కు మెసేజ్ పంపి యూపీఐ పిన్ నంబర్స్ వివరాలు అడుగుతారు ఖాతాదారుడు చాకచక్యంగా వ్యవహరించి బ్యాంకు సిబ్బందిని సంప్రదించవలసిందిగా తెలిపారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్క స్రవంతి జములాకర్, బ్యాంకు మేనేజర్ అంజయ్య,ఫీల్డ్ ఆఫీసర్ నరేష్ ఖాతాదారులు మహిళాసంఘాలసభ్యులురైతులుగ్రామస్తులు తదితరు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి



**ప్రజాపక్షం/కరీంనగర్:** ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీలు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీకిరణ్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ నగరపాలక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు ఇతర ఉన్నతాధికారులతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం 379 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో అత్యధికంగా కరీంనగర్ నగరపాలికకు 74, హౌసింగ్ శాఖకు సంబంధించి 67 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేలకు తగిలేలా విద్యుత్ తీగలు

### అక్రమ విద్యుత్ కనెక్షన్లు ఎన్నో..
### చోద్యం చూస్తున్న విద్యుత్ అధికారులు, సిబ్బంది





**ప్రజాపక్షం/ముథోల్ :** విద్యాత్ అధికారులు,సిబ్బంది బిల్లులు వసూలు చేయడంలో కొందరికి ఒకలా మరి కొందరికి మరోలా వ్యవహరస్తున్నారు.మండల కేంద్రంలో ఎన్నో ఇళ్లకు పెద్ద మొత్తంలో బిల్లులు ఉన్న వసూలు చేయక అమాయక ప్రజల కొద్దిపాటి బిల్లులు ఉన్న విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారు.సోమవారం మండల ఏఈ శ్రీకాంత్ సిబ్బందితో కలిసిప బిల్లులు వసూలు చేయడానికి వెళ్లి బిల్లులుకట్టని వినియోగదారుల కనెక్షన్లు నిలిపివేస్తున్నారు.కానీ అందరికీ ఒకేలా ఈ నియమాన్ని అమలు చేస్తలేరు.కొన్ని వాడల్లో నైతే అసలు బిల్లులు వసూలు చేయాడానికి వెళ్ళడానికి జంకుతున్నారు.అదే అమాయక ప్రజలను మాత్రం వదిలిపెట్టలేరు.ఒక ప్రభుత్వ హోదాలో ఉండి ఇలా వ్యవహరించడం సరికాదని ప్రజలు వాపోతున్నారు.బిల్లులు వసూలుపై ఉన్న శ్రద్ధ సమస్యలపై లేదు.మండలంలోని తరోడా గ్రామంలోనైతే ఏకంగా అక్రమ విద్యుత్ కనెక్షన్ రోడ్డుపై నుండి నేరుగా కనపడేవే.ఒక్క గ్రామంలోనే పరిస్థితి ఇలా ఉంటే మిగిలిన గ్రామాల్లో ఎన్ని అక్రమ కనెక్షన్లు నడుస్తున్నాయో మరి! అంతే కాకుండా కొన్ని ఇటుక బట్టిలు ఏజీఎల్ సర్వీస్ పైనే నడుస్తున్నాయి.ఈ వ్యవహారాలన్నీ స్థానిక లైన్ మెన్ కు తెలిసిన తెలియనట్లు వ్యవహరించడం అనుమానాలకు తావిస్తోంది. ఇటుక బట్టీలకు విద్యుత్ సరఫరాపై ఏఈ శ్రీకాంత్ ను అడగ్గా విజిలెన్స్ అధికారులు వారిపై చర్యలు తీసుకుంటారని మాటత దాటవేస్తున్నారు. స్థానికంగా ఉన్న ఏఈ, లైన్ మెన్ జగదీష్ కనుసన్నల్లో జరుగుతున్న విజిలెన్స్ అధికారులు వచ్చే వరకు వీరు ఏం చేస్తారో అర్థం కావడం లేదు.ప్రభుత్వ నియమాలు పాటించడంలో నిర్వాహకులు ఇలా వ్యవహరించడంపై లైన్ మెన్ జగదీష్‌ను అడగ్గా ఏమి తెలియట్టు దురుసుగా సమాధానం ఇస్తున్నారు.దీంతోపాటు కొన్ని చోట్ల విద్యుత్ తీగలు నేలకు తగిలేలా ఉన్న చూసి చూడనట్టుగా ఉండడం వారికి నిధులపై ఉన్న శ్రద్ధ ఎంత ఉందో స్పష్టంగా తెలుస్తోంది.ఆ వైపు నుండి ఎవరైనా వెళ్ళిన తప్పక తీగలు తగిలి ప్రాణాపాయం జరగడం ఖాయం.వీరు విధులు నిర్వహించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారో,తెలిసే చేస్తున్నారో ఏమో కానీ ఉన్నతాధికారులు వీరిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఫేస్‌బుక్ మిత్రుల సాయంతో విద్యార్థులకు 56 సైకిళ్ళు పంపిణీ



**ప్రజాపక్షం/ధర్మపురి :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థినీ విద్యార్థులకోసం వారి రాకపోకలకై సైకిళ్లు అందించేందుకు సాయం చేయాల్సిందిగా సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ చేసిన విజ్ఞప్తికి ఫేస్ బుక్ మిత్రులు స్పందించి అందించిన రూ.2.71 లక్షలతో విద్యార్థులకు 56 సైకిళ్ళను పంపిణీ చేశారు. ధర్మపురి, బీర్పూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు సోమవారం సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక న్యూ టిటిడి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా జగిత్యాల డీఎస్పీ పి.రఘుచందర్ హాజరై సైకిళ్ళను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ రఘుచందర్ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాన్ని సమాజహితానికి, నిరుపేదలకు సహాయం అందించేందుకు ఉపయోగించడం అభినందనీయమని అన్నారు. సైకిళ్లు పొందిన విద్యార్థులు బాగా చదువుకుని మంచిస్థాయికి చేరుకున్నాక ఈవిధంగా ఇతరులకు సాయం చేయాల్సిందిగా సూచించారు.ఫేస్ బుక్ వేదికగా రేణికుంట రమేష్ పెట్టిన పోస్టులకు స్పందించి పదేళ్లుగా దాతలు నిరుపేదలకు సహాయం అందించడం గొప్ప విషయమని పేర్కొన్నారు.పోలీస్ శాఖ పక్షాన మరో ఇద్దరు విద్యార్థులకు సైకిళ్లు అందిస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమానికి హాజరైన దేవస్థానం ఈఓ సంకటాల శ్రీనివాస్ సైతం ఒక విద్యార్థికి తనవంతుగా సైకిల్ ఇస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో స్థానిక సీఐ ఎలపాటి రాం నర్సింహారెడ్డి, ఎస్సై గురుక మహేష్,ఎంఈఓ సీతాలక్ష్మి ,అభయహస్తం స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉద్యాన శాఖ, వ్యవసాయ, సహకార శాఖ ,లోహియా ఎడిబుల్ ఆయిల్స్ ఆధ్వర్యంలో సోమవారం ఆయిల్ పామ్ పంట సాగుపై అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని బొట్ల కరుణ మాట్లాడుతూ ప్రస్తుతం పంట మార్పిడి తప్పనిసరి అని ,దానికోసం ఆయిల్ పామ్ పంటతో పంట మార్పిడి చేయటంతో పాటు అంతర పంటలుగా అరుతడి పంటలు ఇతర ఉద్యానవన పంటలు వేసుకోవచ్చునని సూచించారు .అనంతరం ఉద్యాన శాఖ అధికారిని అర్చన మాట్లాడుతూ ఆయిల్ పామ్ ,సాగు వల్ల రైతులకు లాభదాయకంగా ఉంటుందని ,చీడ పీడల బెడద తక్కువ ఉంటుందని కోతుల బెడద ఉండదని రైతులు ఆర్థికంగా ఎదగవచ్చని అన్నారు.దీనికిగాను ప్రభుత్వం పెద్ద ఎత్తున సబ్సిడీలు ఇస్తుందని ఆయిల్ పామ్ మొక్కలపై 90శాతం సబ్సిడీ ఉంటుందని ఒక మొక్కకి రైతు 20 రూపాయలు కడితే సరిపోతుంది.డ్రిప్ పై ఎస్సీ ,ఎస్టి రైతులకు 100శాతం సబ్సిడీ ఉంటుందని ,బిసి రైతులకు (ఐదు ఎకరాల పై) 90 శాతం సబ్సిడీ ,ఓసి రైతులకు (5 ఎకరాలపై) 80 శాతం సబ్సిడీ ఉంటుందని ,పెట్టుబడి సాయం ఎకరానికి ఒక సంవత్సరానికి 4200 ల చొప్పున నాలుగు సంవత్సరాల వరకు అందజేస్తున్నట్లు తెలిపారు .ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకొని వెంటనే ఆయిల్ పామ్ సాగు చేసుకున్నట్లయితే రైతుల యొక్క ఆర్థికంగా స్థితిగతులు మెరుగుపడతాయని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ ,మండల వ్యవసాయ అధికారిని కరుణ,ఉద్యాన శాఖ అధికారిని అర్చన ,విస్తరణ అధికారులు,ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ ,మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్,ఉప సర్పంచ్ లు రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రజనీకాంత్

**ప్రజాపక్షం/కరీంనగర్:** భారత విద్యార్థి ఫడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సందర్భంగా తెలంగాణ చౌక్ నుండి మహాత్మ జ్యోతిరావు పూలే గ్రౌండ్ వరకు భారీ ర్యాలీ తీసి ఆవిర్భావ సభ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ స్వాతంత్రం ప్రజాస్వామ్యం, సోషలిజం ఆశయాలతో కూడిన జెండాను జిల్లా కార్యదర్శి గజ్జల శ్రీకాంత్ ఎగరవేసి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడుశనిగరపు రజనీకాంత్, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు శనిగరపు రజినీకాంత్ మాట్లాడుతూ, ఉద్యమాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ పురుడు పోసుకొని 55 ఏళ్ళు పూర్తిచేసుకుని 56వ సం॥ లో అడుగు పెట్టిందన్నారు. విద్యారంగ సమస్యలపై దేశంలో నిరంతరం సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ శాస్త్రీయ విద్యా విధానం, అందరికీ విద్యా ఉపాధి అవకాశాలు కల్పించాలని, కులమత, ప్రాంతాలకు అతీతంగా సమానమైన విద్యను అందించడం కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. 56సంవత్సరాల్లో ఎంతోమంది విద్యార్థులు అసువులు బాసారని, వారి స్ఫూర్తితో నేడు ప్రభుత్వాలపైన పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఉద్యమాలు పోరాటాలు చేయడమే కాకుండా అనేక విజయాలు సాధించిన ఘనత ఎస్ఎఫ్ఐది అని అన్నారు. బిజెపి ప్రభుత్వం ఉన్నత విద్య నియంత్రణ కోసం వికసిత భారత్ శిక్షా అధిష్ఠాన్ 2025 పేరుతో నూతన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తెస్తోంది. దేశంలోని వైద్య, న్యాయ విద్య మినహా మిగిలిన అన్ని ఉన్నత విద్యా సంస్థలకు ఒక గొడుగు సంస్థలా పనిచేస్తుంది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆసంపల్లి వినయ్ సాగర్, జిల్లా సహాయ కార్యదర్శి గట్టు ఆకాష్, జిల్లా కమిటీ సభ్యులు రాకేష్, సందేశ్, మానస, సంజన, సన్నీ, అక్షయ్, నాయకులు రఘు, అశ్విని, అమూల్య, రమ్య, మనోజ్, నవీన్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల ముందస్తు అరెస్ట్

**ప్రజాపక్షం/ముత్తారం :** అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ముత్తారం మండలంలోని పలు గ్రామాల ఆశావర్కర్లను సోమవారం తెల్లవారుజామున ముత్తారం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఈ సందర్భంగా ప్రజాస్వామ్యవాదులు ఆరోపించారు. శాంతియుతంగా తమ డిమాండ్ లను వినిపించాలనుకున్న ఆశా వర్కర్లను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పలువురు వ్యాఖ్యానించారు. ఈ ముందస్తు అరెస్టులపై స్పందించిన పోలీసులు, శాంతిభద్రతల పరిరక్షణ కోసమే ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ముందస్తు జాగ్రత్త చర్యలుగా అరెస్టులు చేశామని స్పష్టం చేశారు.

**– మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు..**

మాజీ సర్పంచ్ లను ముందస్తు అరెస్టు ః పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని మాజీ సర్పంచుల ఆందోళన కొనసాగుతుంది. సోమవారం నుంచి జరుగుతున్న శాసనసభ సమావేశంలో తమ సమస్యల పరిష్కరించాలని మాజీ సర్పంచ్ ల సంఘం ఇచ్చిన పిలుపు మేరకు హైదరాబాద్ వెళుతున్న మాజీ సర్పంచులను ముందస్తు ముత్తారం ఎస్సై రవికుమార్ ఆధ్వర్యంలో సోమవారం పోలీసులు అరెస్టు చేశారు.ఈ పోతారం మాజీ సర్పంచ్ నేతేట్ల మహేందర్,ధర్యాపూర్ మాజీ సర్పంచ్ గాధం స్రవంతి శ్రీనివాస్, మైదంబండ మాజీ సర్పంచ్ ఎర్రం శారద సదానందం తోపాటు తదితరులు ఉన్నారు.

## సర్పంచ్‌గా ఓడినా సేవలు చేస్తూనే ఉంటాం: పద్మ ఆనంద్

**ప్రజాపక్షం/ముత్తారం :** నాడు కార్యకర్తగా కాంగ్రెస్ పార్టీలో పనిచేసి 2008 నుండి 2013 వరకు వార్డు సభ్యులుగా, 2013 నుండి 2018 వరకు సర్పంచ్ గా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపి, అలాగే మహిళ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలుగా 2023 నుండి మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలుగా నేటి వరకు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేసిన గోవిందుల పద్మఆనంద్ సర్పంచ్ ఎన్నికలలో సల్ప మెజారిటీతో ఓడిపోయారు. అయినా తాము ఓడినప్పటికీ గ్రామానికి మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో సేవలు చేస్తూనే కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని వారు అంటున్నారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన గోవిందుల ఆనంద్ పద్మ ఇటీవలే నిర్వహించిన మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచిగా ఎన్నికల బరిలో దిగారు. అయితే స్వల్ప మెజారిటీతో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిపై ఓడిపోయారు. తన ఓటమితో కుమిలిపోకుండా తనను నమ్ముకున్న ప్రజల కోసం పార్టీ బలోపేతం కోసం పని చేస్తూ..నిత్యం గ్రామ ప్రజలకు సేవలు చేస్తూనే ఉంటానని గోవిందుల పద్మ ఆనంద్ అలాగే తమకు ఓట్లు వేసిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ ప్రజల క్షేమం కోసం నిరంతరం శ్రమిస్తామన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని ఇది ప్రజలకు తెలుసునని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో జరగబోయే ఎన్నికలలో పోటీ చేసే అవకాశం వస్తే తమను ఆశీర్వదించాలని గ్రామ ప్రజలను పద్మ ఆనంద్ కోరుతున్నారు.

## వృథాగా పోతున్న బోరునీరు ..!

### గేట్‌వాల్వ్ బిగించాలని మొర



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండలంలోని రాచర్ల బొప్పాపురం గ్రామంలోని పలువార్డులలో మంచినీరు మురుగునీటి కాల్వలో విడిచిపెట్టారని పాలకవర్గం పట్టించుకోవాలని అక్కడి వాస్తవ్యులు కోరుతున్నారు.గేట్‌వాల్వ్ బిగించి వృథాగ పోతున్న నీటిని కట్టడి చేయాలంటున్నారు.జీపి చెందిన బోరు నుండి కొన్ని కుటుంబాలకు నీటి సరఫరా జరుగుతుందని.పైపులైన్‌కు సంభందించిన వాల్వ్ బిగించకపోవడంతో నీరు వృథాగ వెలుతుండటంతో నాచువృద్ధి చెందిందని అన్నారు.గతకొన్ని నెలలుగా ఈ సమస్య ఉందని ఇప్పటి పాలకులకు చెబుదామంటే పట్టించుకున్న నాథుడు కరువయ్యారని పేర్కొన్నారు.ఇంకను తమ సమస్యలను చెప్పుకుందామంటే జీపిలో అధికారులు,పాలకవర్గం సరిగా ఉండటం లేదంటున్నారు.వెంటనే ఇప్పుడున్న నూతనపాలకవర్గం పట్టించుకుని మరమ్మత్తులు చేపించాలని అక్కడి కాలని ప్రజలు కోరుతున్నారు.అంతేకాకుండా ప్రజాశ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని అదనంగా పోతున్న నీటివృథాను అరికట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.డ్రైనేజి,ఇతరాత్ర సమస్యల పట్ల దృష్టి కేంద్రీకరించాలని,పారిశుధ్యం పట్ల పట్టించుకున్న నాథులు కరువయ్యారన్నారు.మురుగునీరులో నీరు విడవటం వల్ల దోమలు వ్యాప్తి చెందుతాయని సిజనల్ వ్యాధులు ప్రభలె అవకాశం ఉందన్నారు.పట్టింపు లేకపోతే జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళతామని అన్నారు.

## అయ్యప్ప స్వాములకు విరాళాలు

**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన 21 మంది అయ్యప్ప స్వాములు తమ దీక్ష పూర్తి చేసుకొని శబరిమలై వెళుతున్నారు. వీరికి గ్రామ సర్పంచ్ లక్ష్మి నారాయణ విగ్రహాల కోసం రూ. 51 వేలు, ఉపసర్పంచ్ శ్రీను పదివేలు, అవదూత నర్సయ్య ఐదువేలు, మీసాల నవీన్ ఐదువేలు అందజేశారు. అలాగే జక్కుల భూమయ్య, అవధూత చందన్ రెండు వేల చొప్పున డబ్బులు వారి ప్రయాణ ఖర్చులకు అందజేశారు.